Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 307 విశాఖపట్నం, 26 సెప్టెంబరు 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఎపి అభివృద్ధికి రూట్ మ్యాప్!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2047నాటికి దేశంలో నెం.1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన విశాఖ నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి జనార్ధన్ రెడ్డి, సిఐఐ ఎపి శాఖ చైర్మన్ వి.మురళీకృష్ణ, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ బిజినెస్ చైర్మన్ జిబిఎస్ రాజు అతిథులుగా హాజరయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు, ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సదస్సుకు జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సులో లోకేష్ మాట్లాడుతూ... రాష్టంలో కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన అత్యధిక ప్రాధాన్యత నిస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వ చర్యల కారణంగా అయిదేళ్లుగా స్పీడ్ బ్రేకర్లు పడ్డాయి. అన్నివిధాలా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగవంతంగా ముందుకు సాగుతోంది.

**అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి**

చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రధానంగా మేం దృష్టిసారించాం. అందులో భాగంగా ప్రతిజిల్లాలో ఒక రంగంపై దృష్టిసారించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం. కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ అభివృద్ధిపై దృష్టి సారిస్తాం. రాబోయే అయిదేళ్లలో 72గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా హైడ్రో, విండ్, సోలార్ విద్యుతుత్పత్తి ప్రాజెక్టులు పెద్దఎత్తున అక్కడకు వస్తాయి. అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడప జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్, ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో క్యాపిటల్ రీజియన్, గోదావరి జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. రోడ్లు, మౌలిక సదుపాయాలు గత అయిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. గోదావరి జిల్లాల్లో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల్ కారిడార్ అక్కడ రాబోతోంది.

**విశాఖపట్నంలో అంతర్జాతీయ స్థాయి డాటా సెంటర్**

విశాఖపట్నాన్ని ప్రపంచంలోనే నెం.1 ఐటి హబ్ గా తయారు చేయాలన్నది మా లక్ష్యం. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయి డాటా సెంటర్ అభివృద్ధి చేయబోతున్నాం. ఉత్తరాంధ్రను ఫార్మా హబ్ గా తీర్చిదిద్దుతాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభయ్యాక విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎయిర్ కనెక్టివిటీ ఏర్పాటుకు కృషిచేస్తాం. అయితే కేవలం పోర్టులు, ఎయిర్ పోర్టులు ఉంటే మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందినట్లు కాదు. ఆయా రంగాల్లో సాధించిన అభివృద్ధి ద్వారా వచ్చిన సంపద సమాజంలో అన్నివర్గాలకు పంపిణీ చేయడమే అసలైన అభివృద్ధి. దేశంలో 2వ అతిపెద్ద ఎయిర్ పోర్టుగా నేడు హైదరాబాద్ ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందింది. దీనిద్వారా సృష్టించిన సంపదతో తెలంగాణా వేగంగా అభివృద్ధి చెందుతోంది. జిఎంఆర్ ఆధ్వర్యాన భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం ద్వారా విశాఖపట్నంలో దేశంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాం.

**ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మహా విశాఖ**

విశాఖపట్నాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తయారుచేయడమే మా లక్ష్యం. ఆర్థిక రాజధానికి విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తాం. త్వరలో విశాఖపట్నంలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ రాబోతోంది. విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ పనులను వేగవంతం చేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది గతం మాట. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నాం. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలతో

(మిగతా 2లో)

## సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర: చంద్రబాబు



**విజయవాడ:** వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయట పడగలిగాం.

విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం.

(మిగతా 2లో)

## హీరోయిన్ జెత్వానీ కేసు.. ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో స్వల్ప ఊరట



ముంబై హీరోయిన్ కాదంబరి జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీ నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచారణ జరిపింది. విశాల్ గున్నీపై అక్టోబర్ 1వ తేదీ వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 1కి వాయిదా వేసింది.

జెత్వానీ కేసులో కీలక నిందితుడిగా (ఏ1) ఉన్న కుక్కల విద్యాసాగర్ కు కోర్టు ఇప్పటికే 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారుల పేర్లను చేర్చారు. ఏ2గా పీఎస్సార్ ఆంజనేయులు, ఏ3గా కాంతి రాణా,

(మిగతా 2లో)

## ఏయూలో డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఏర్పాటు చేస్తున్నారు. అమెరికాకు చెందిన ఈక్యూ4పీస్ సంస్థతో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఈ కేంద్రం ఏర్పాటుకు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. బుధవారం ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, ఈక్యూ4పీస్ సంస్థ డైరెక్టర్ మాట్ పెరల్స్టీన్‌లు సంతకాలు చేశారు.

ఈ కేంద్రం ఎమోషనల్ ఇంటిలిజెన్స్, యాంగర్ మేనేజ్‌మెంట్, పీస్ కమ్యూనికేషన్, కాన్ఫ్లిక్ట్ రిజల్యూషన్ అంశాలపై నూతన కోర్సులను అందిస్తుంది. సర్టిఫికేట్, డిప్లమా, పీజీ డిప్లమా కోర్సులను ఈ కేంద్రం నుంచి నిర్వహిస్తారు. ఈ కేంద్రం నుంచి పీస్ కమ్యూనికేషన్‌పై పరిశోధనలు నిర్వహించడంతోపాటు, శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో భావోద్వేగ స్థాయి, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి రూపొందించి నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యతో శాంతిని పెంపొందించడం ప్రముఖమని తెలిపారు.

## బ్రహ్మశ్రీ శ్రీ రామాచార్యులకు ఘన సత్కారం



**కసింకోట, (విశాఖ సమాచారమ్):** కసింకోటకు చెందిన బ్రహ్మశ్రీ రేజేటి శ్రీరామచార్యులను విశాఖకు చెందిన శ్రీ బాలభాను అర్చక పురోహిత సంఘం ఘనంగా సత్కరించింది. బుధవారం సంఘం కార్యవర్గ సభ్యులు రామాచార్యులను వేదమంత్రాల నడుమ దుశ్శాలువ జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోస్యుల కామేశ్వర శర్మ మావుడూరు కిషోర్ కుమార్ శర్మ మాట్లాడుతూ.. ఇటీవల విశాఖ తోటగరువు ప్రాంతంలో రామాచార్యుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు చండీ సహిత సుదర్శన యాగం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ చేపట్టిన ఈ హోమానికి రామాచార్యులు బ్రహ్మత్వం వహించారని వెల్లడించారు. ఈ ఐదు రోజులు పాటు వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి, శివపార్వతులు, వెంకటేశ్వర స్వామి, సూర్య నారాయణ స్వామి, సీతారాముల కల్యాణాన్ని కూడా నిర్వహించామన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలని సత్సంకల్పంతో రామాచార్యులవారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పంతుల వెంకటరమణ శర్మ, ఉపాధ్యక్షులు మురపాక కృష్ణమూర్తి ఇతర సభ్యులు జోష్యుల గోపి బాబు, దార్లపూడి దినమని శర్మ, వేమకోటి ఉమా శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంతింటి కలను నిజం చేయడంలో నిర్లిప్త ధోరణి కనబరిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. పనుల పురోగతిపై లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ ప్రగతిని సాధించకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు, అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలు చిత్తశుద్ధితో పనిచేసి ప్రగతిని సాధించాలని పేర్కొన్నారు.గతంలో మాదిరిగా ఇసుక, సిమెంట్, ఐరన్,ఇటుక తదితర సమస్యలు లేవని, అయినప్పటికీ పనుల్లో పురోగతి కనిపించకపోవడం శోచనీయమని అన్నారు. ఇకపై ఎటువంటి సాకులు వినడానికి తాము సిద్ధంగా లేమని, ఇదే కొనసాగితే సహించేదిలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత అధికారులు, గుత్తేదారులు,

ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలతో కలెక్టర్ సమీక్షించారు. తొలుత గృహ నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన ఆయన వచ్చే సోమవారం నుంచి అన్ని లేఅవుట్లలో గృహ నిర్మాణాలు జరగాలని అన్నారు. లబ్ధిదారులు ముందుకు వచ్చి నిర్మాణాలు చేసుకునేలా, ఈ నెల 27,28,29 తేదీల్లో చైతన్య వంతులను చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలను ఆదేశించారు.ఈ పథకంలో లబ్ధిపొందిన వారికి మరొక్క గృహ పథకంలో అవకాశం ఉండబోదని లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు. గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. రోజుకు 100 ఇళ్ల వరకు స్టేజ్ అప్డేషన్ జరగాలని నిర్దేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయం లోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. మార్చి 2025 నాటికి అన్ని లేఅవుట్లలో ఆర్సీ స్టేజికి ఇళ్లను తీసుకురావాలని, ఇంకా ఆరు మాసాల గడువు ఉన్నందున, ఈలోగా అన్ని ప్రారంభం కావాలని కలెక్టర్ వివరించారు. గృహ నిర్మాణాలతో పాటు మౌలిక వసతులపై దృష్టి సారించాలని, అందులో ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి సంతోషంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణాల్లో జోరు పెంచి, జిల్లాను మంచిస్థానంలో నిలిపేందుకు కృషిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి.అఖిల, ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదార్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి దుర్గామల్లేశ్వరి ఆలయ శరన్నవరాత్రి మహోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆలయ అధ్యక్షులు మార్గాన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాంనగర్లో వెలసిన దుర్గా మల్లేశ్వర ఆలయం దగ్గర దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి ఉత్సవాలు పోస్టర్ నగర పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. 3వ తేదీన అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపుతో పాటు బాలత్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 4వ తేదీ గాయత్రి దేవిగా, 5వ తేదీ అన్నపూర్ణ దేవిగా, 6న లలితా త్రిపుర సుందరీ దేవిగా, 7వ తేదీన మహా చండీ దేవిగా, 8వ తేదీన మహాలక్ష్మీ దేవిగా, 9వ తేదీన సరస్వతి దేవిగా, 10వ తేదీన శ్రీ కనక దుర్గా దేవిగా, 11వ తేదీన మహిషాసుర మర్ధని దేవిగా, 12వ తేదీన రాజ రాజేశ్వరి దేవిగా అమ్మవారికి అలంకరించి దుర్గాదేవి శరన్నవ రాత్రి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంఘ కన్వీనర్ రాజు గౌడ్ యాత, నెక్కేళ్ళ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు విచారణకు హాజరైన కవిత



ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బుధవారం కోర్టు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ కేసులో సీబీఐ

(మిగతా 2లో)



# పేదలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పేదలకు మంచి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే విజయ చంద్ర అన్నారు పార్వతీపురం పట్టణం 16 వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో హాజరయ్యారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల వరదలు వస్తే విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రులు కలెక్టర్లు, ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి బాధితులను పరామర్శించారు అన్నారు. ఎటువంటి కష్టాలు ఉన్నాయి అని స్వయంగా తెలుసుకుని పరిష్కరించారంటే మంచి మనసు ఉండబట్టే సాధ్యమైందని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి మంచి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నందున అందరికీ మంచి జరుగుతుందని విజన్ 2027 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాల్ అధికారులు, టిడిపి నాయకులు గొట్టపు వెంకటనాయుడు,బార్నాల సీతారం, తేజపతి, నిర్మల కుమారి, బడే గౌరు నాయుడు, కోలామధు, మజ్జి వెంకటేష్, అల్లు బుజ్జి, చీకటి బద్రి నారాయణ, జనసేన నాయకులు గోవిందమ్మ, మరియు టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ గమనాన్నే ప్రభావితం చేస్తున్న చైనా 'త్రీ గోర్జెస్ డ్యామ్'



రపంచంలోనే అతిపెద్దదైన డ్యామ్ చైనాలో ఉంది. చైనాలోని ఈ త్రీ గోర్జెస్ డ్యామ్ భూ గమనాన్నే ప్రభావితం చేస్తోందని, ఇది శ్రేయస్కరం కాదని బ్రిటన్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల మానవాళికి ముప్పు పొంచి ఉందని బ్రిటన్ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనాలోని యాంగ్జీ నదిపై సుమారు 2.33 కిలో మీటర్ల పొడవు, 181 మీటర్ల ఎత్తులో 2006లో త్రీగోర్జెస్ డ్యామ్ ను నిర్మించారు.

ఈ డ్యామ్‌ను 1994లో ప్రారంభించి 2006లో పూర్తి చేశారు. డ్యామ్ నిర్మాణం కోసం 114 పట్టణాలను, 1,680 గ్రామాలను చైనా నేలమట్టం చేసింది. ఈ డ్యామ్ కు మూడు నదుల నుండి నీరు వచ్చి చేరుతుంది. సుమారు పది ట్రిలియన్ గ్యాలన్ల నీరు డ్యామ్‌లో నిల్వ ఉంటోంది. అంత భారీ మొత్తంలో ఒకే చోట నీరు చేరడంతో భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గపోయిందని అప్పట్లో శాస్త్రవేత్తలు లెక్కలతో అంచనా వేశారు. అంతే కాకుండా సూర్యుడి నుంచి భూమి రెండు సెంటీ మీటర్ల మేర దూరం జరిగిందని వెల్లడించారు. ఇది ప్రస్తుతం ఇంకా పెరుగుతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

భూమిపై భారీ మొత్తంలో ఏమైనా మార్పులు చోటు చేసుకున్నప్పుడు దాని ప్రభావం భూ గమనంపై పడుతుందని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా కూడా పదే పదే చెబుతోంది. ప్రపంచంలోనే అతి పెద్దవైన మూడు అణు విద్యుత్ కేంద్రాల ఉత్పత్తికి సమానంగా ఈ డ్యామ్ నుండి 22,500 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఈ డ్యామ్ లోని నీటి నిల్వ కారణంగా భూమి అడుగున ఒత్తిడి పెరిగి భూకంపాలు సంభవించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## తిరుమల లడ్డు అపవిత్రం చేసిన వారిని ఉరి తీయండి



మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): . కృష్ణాజిల్లా మచిలీపట్నంలో స్థానిక కూనపరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నందు రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి లడ్డు ప్రసాదంలో అవినీతికి పాల్పడటం చాలా హేయమైన చర్య అని దుర్మార్గమని దానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు బెజవాడ కనకదుర్గమ్మ తల్లి గుడి మెట్లు శుద్ధి చేసి బొట్లు పెట్టి ప్రక్షాళన చేయటం చాలా సుభ పరిణామం అని మాట్లాడుతూ అలాగే అంబటి రాంబాబు ఏం మాట్లాడుతున్నాడో తనకే తెలియదని ఆయనకు తెలిసిందల్లా డాన్సులు వేయడం తప్ప ఏమీ తెలియదని దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని గాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారిని గాని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని అది తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కృష్ణాజిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షురాలు శ్రీమతి లంకిశెట్టి నీరజ మాట్లాడుతూ తిరుపతి లడ్డులో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ను వాడటం క్షమించరాని నేరమని దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని దోషులు ఎంతటి వారైనా వారిని ఉరి తీయాల్సింది గా రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో మేము కోరుకుంటున్నాము.భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం. ధూళిపాల శ్రీరామ్మూర్తి గారు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో సనాతన ధర్మం అందరూ పాటించాల్సిందే హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా దోషులను వెంటనే శిక్షించి భగవంతుడిపై ప్రేమ భక్తి పెంపొందేల తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ప్రధానమంత్రి మోడీ గారిని కోరడం జరిగినది.. ఈ కార్యక్రమానికి హరికృష్ణ,విన్నకోట సుబ్బారావు, వన్నెంరెడ్డి ప్రసాదు,జరుగు వెంకట సుబ్బారావు,విన్నకోట సంధ్య, వేముల కుమారి,మోగంటి బాలాజీ, వన్నెంరెడ్డి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణానికి స్థల పరిశీలన



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ గ్రామం సబ్ స్టేషన్ కూడలి వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు గ్రామ యువకులు రెండు రోజులు క్రితం వినతి పత్రం అందజేసిన పిమ్మట జిల్లా కలెక్టర్ స్పందించి, బుధవారం అసిస్టెంట్ ఇంజనీర్ ఆఫ్ పంచాయతీరాజ్ అధికారిని విచ్చేసి స్థలం పరిశీలించారు. స్థలం పరిశీలించి అక్కడున్న విద్యార్థులను, ప్రయాణికులను ఇబ్బందులను అడిగి తెలుసుకుని దీనిపై ఒక నివేదిక కలెక్టర్కు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల, కాలేజీ విద్యార్థులు, టిడిపి మండల విద్యార్థి విభాగ అధికార ప్రతినిధి వర్రీ చంద్రశేఖర్ ,మండల తెలుగు యువత అధ్యక్షుడు పైల చిన అక్కు నాయుడు, బండారు చిన్ననాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం ఉత్సవాల్లో కళా ప్రదర్శనలకు అవకాశం

విజయనగరం: విజయనగరం ఉత్సవాల్లో అక్టోబర్ 13, 14 తేదీలలో స్థానిక ఆనంద గజపతి కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెన్యూ ఇంచార్జ్ ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ ఉమా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో పాల్గొన దలచిన వారు తమ వివరాలను స్థానిక మహారాజా సంగీత నృత్య కళాశాల నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల అందజేయవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కు సెప్టెంబరు 28 వ తేదీ ఆఖరు తేదీయని, గడువు తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించ బడవని తెలిపారు. క్లాసికల్ , సెమి క్లాసికల్ , భక్తి సంగీతం బృంద నృత్యాలకు మాత్రమే అవకాశం కలదని, ప్రతి బృందం ప్రదర్శనకు 15 నిముషాలు లోపల సమయం కేటాయించడం జరుగుతుందని తెలిపారు.. ఎంపిక చేసిన బృందాలకు ప్రదర్శించ వలసిన తేదీ, సమయం టెలిఫోన్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని, దరఖాస్తు నందు టెలిఫోన్ వివరాలను కూడా రాయవలసి ఉంటుందని అన్నారు. ఒక ఇంటి నుండి ఒక బృందంకు ఒక ప్రదర్శనకు మాత్రమె అవకాశం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.

| పంచాంగం | గురువారం 26 -09-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, వర్షఋతువు<br>భాద్రపద మాసం |
|---|---|
| తిథి | : బ. నవమి సా. 04.25 |
| నక్షత్రం | : పునర్వసు తె. 05.59 |
| వర్జ్యం | : ప. 03.49 ల 05.26 |

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పరిధిలోని చినగదిలి వద్ద గల ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అఖిల పక్షాల సమక్షంలో బుధవారం ఉదయం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా ఆయన గోదాము లను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల ఉన్న వీవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఆయన వెంట వివిధ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం పలాస గ్రామం లో ఉన్న శ్రీ సత్యసాయి మందిరం వద్ద, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్య తో ,శ్రీ సత్యసాయి సేవ సమితి పలాస వారి ఆధ్యర్యంలో ఉచిత కంటి పరీక్షలు చెయ్యడం జరిగింది, ఈ శిబిరం లో 128 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 60 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు

మరియు కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 2,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషల్లిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు రెఫెర్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు కన్వీనర్ శ్రీ డోకి జగదీశ్, జిల్లా సాధన శిబిరం ఇంచార్జి jch శ్రీనివాస్, b.కామేశ్వరరావు, తర్లన రమేష్, m.రామేశం m.కామేశ్వరరావు, కృష్ణ స్వామి, g.కృష్ణ, శరత్ బాబు, p.కొండలరావు మరియు సేవాదళ్ సభ్యులు శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ సురేష్ గారు , శంకర్ ఫౌండేషన్ క్యాంపు జూనియర్ మేనేజర్ సాయి కుమార్ ,కో ఆడినేటర్ ప్రసాద్ , మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఎపి అభివృద్ధికి రూట్ మ్యాప్!

త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీ, ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలు ప్రకటిస్తాం. రాష్ట్రంలో యువ ఐఎఎస్ అధికారి సారధ్యంలో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడిబి)ని పునరుద్దరించాం. దీనిద్వారా సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన అనుమతులు ఇస్తాం. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈడిబి క్రియాశీలకంగా పనిచేయబోతోంది. ప్రస్తుతం దేశంలో 9వ అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న విశాఖ పట్నాన్ని రాబోయే అయిదేళ్లలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జిఎంఆర్ చేస్తున్న కృషి అభినందనీయం. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి, వికసిత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మంత్రి నారా లోకేష్ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

**రూ.17వేల కోట్లతో పోర్టుల అభివృద్ధి: మంత్రి జనార్ధన్ రెడ్డి**

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వాన వేగవంతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.17వేల కోట్ల రూపాయల వ్యయంతో పిపిపి విధానంలో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులు శరవేగంగా నిర్మితమవుతున్నాయి. రాష్ట్రంలో నేషనల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ పైప్ లైన్ లో ఉంది. మౌలిక సదుపాయాల వృద్ధిలో భాగంగా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నాం. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా సాగుతోంది. గ్లోబల్ మార్కెట్ కు దీటుగా విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం. పిపిపి మోడ్ లో క్రిటికల్ ఇన్ ఫ్రా, హౌసింగ్ ప్రాజెక్టులు చేపడతాం. చంద్రబాబునాయుడు మార్గనిర్దేశకత్వంలో ఇన్ ఫ్రా అభివృద్ధిలో భాగంగా విశాఖ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నయ్ - బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. కొత్తగా గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రాబోతున్నాయని జనార్ధన్ రెడ్డి చెప్పారు.

**18నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి: ఎంపి భరత్**

రాబోయే 18నెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో విశాఖపట్నం దేశంలో 10వ నగరంగా ఉండగా, ఎయిర్ కనెక్టివిటీ విషయంలో మాత్రం 27వస్థానంలో ఉందని అంటూ ఈ గ్యాప్ ను సరిదిద్దాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖపట్నం నుంచి ఇంటర్నేషనల్ ఎయిర్ కార్గో ప్రారంభమైంది. వ్యక్తిగత విద్యుత్ యూనిట్ ఏర్పాటుచేసుకునేలా త్వరలో రాష్ట్రంలో పిఎం సూర్య పథకం ప్రారంభం కాబోతోంది. దీనిద్వారా విప్లవాత్మక మార్పులు రావడంతోపాటు చౌకగా విద్యుత్ లభిస్తుంది. విశాఖ నగరంలో ఇప్పటికే ప్రారంభమైన ఇన్ ఫ్రా ప్రాజెక్టులపై మంత్రి లోకేష్ దృష్టిసారించి, వేగంగా పూర్తిచేసేందుకు సహకరించాలి. షీలానగర్ , సబ్బవరం రోడ్డు విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి. అనకాపల్లి , భీమిలి రోడ్డు విశాఖపట్నం నగరం గుండా వెళ్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఈ సమస్య పరిష్కారానికి 12 ఫ్లైఓవర్లు ప్రతిపాదించాం. ఎలివేటెడ్ హైవే రోడ్డు నిర్మించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ట్రాఫిక్ నియంత్రణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక మార్గాలను అన్వేషిస్తున్నాం. అధునాతన టెక్నాలజీతో హౌసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకురావాలి. మంత్రివర్గంలో యువ నాయకత్వంతో విశాఖనగరం వేగవంతంగా అభివృద్ధి సాధించబోతోంది, ఇందుకు పారిశ్రామికవేత్తలు తమవంతు సహాయ,సహకారాలు అందించాలని ఎంపి భరత్ విజ్ఞప్తిచేశారు. సమావేశంలో సిఐఐ విశాఖ జోన్ చైర్మన్ గ్రంధి రాజేష్, ప్రతినిధులు ఈ.శంకర్రావు, వి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర: చంద్రబాబు**

బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొక్లెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులను ఫైర్ ఇంజన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు.

ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం" అని చంద్రబాబు తెలిపారు.

**హీరోయిన్ జెత్వానీ కేసు.. ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీకి హైకోర్టులో స్వల్ప ఊరట**

ఏ6గా విశాల్ గున్నీ ఉన్నారు. ఏ4గా వెస్ట్ జోన్ మాజీ ఏసీపీ హనుమంతరావు, ఏ5గా ఇబ్రహీంపట్నం మాజీ సీఐ సత్యనారాయణ పేర్లను చేర్చారు. ఈ కేసులో నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉన్న నేపథ్యంలో ఐపీఎస్ అధికారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే వీరు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.

**కోర్టు విచారణకు హాజరైన కవిత**

దాఖలు చేసిన ఛార్జ్ షీట్ పై ఈరోజు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. ఈ విచారణకు కవితతో పాటు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో పాటు ఇతర నిందితులు కూడా హాజరయ్యారు. కవిత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా విచారణకు హాజరయ్యారు.

ప్రతివాదులకు సీబీఐ అందజేసిన ప్రతులు సరిగా లేవని విచారణ సందర్భంగా కోర్టుకు న్యాయవాదులు తెలిపారు. దీంతో, సరైన ప్రతులను ప్రతివాదులకు అందజేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. లిక్కర్ కేసులో కవిత ప్రస్తుతం బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే. ఆగస్ట్ 27వ తేదీన కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## ప్రైవేట్ ఆసుపత్రులలో సేవలపై కమిటీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రైవేట్ ఆసుపత్రులలో సేవలపై కమిటిని నియమించి తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ సమీక్షించారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆధునిక యంత్రాలు, మందులు గమనించాలన్నారు. ముఖ్యంగా అనిస్తేషియా సేవలు అందుబాటును నిశితంగా పరిశీలించి నివేదికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. అనిస్తీషియా లేకుండానే సేవలు అందిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలు జరగరాదని జిల్లా కలెక్టర్ అన్నారు. మృతికి కారణమయ్యే అధికారులు, సిబ్బంది పట్ల చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మాతృ మరణాల పట్ల సంబంధిత కమిటి పక్కాగా పరిశీలన జరపాలని ఆయన ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితుల పట్ల పూర్తిగా సమాచారం ఉండాలని ఆయన అన్నారు. గర్భిణీలను ఆసుపత్రిలో చేర్చినపుడు సంబంధిత ఆసుపత్రి మంచి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వివిధ ఆసుపత్రుల్లో జరిగిన మాతృ మరణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఆసుపత్రిలో ఒక నెలలో జరిగిన ప్రసవాలు, అందులో హై రిస్క్ కేసులు విధిగా గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఏ ప్రాంతంలో ఎక్కువ హై రిస్క్ కేసులు ఉంటాయో అటువంటి ప్రాంతాల్లో మరిన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అభా ఐడి కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రక్త హీనతపై దృష్టి సారించాలని, హిమోగ్లోబిన్ స్థాయి 9 గ్రాముల కంటే తక్కువగా ఉంటే దానిని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫీడర్ అంబులెన్సులు వెళ్లే పరిస్థితి లేని గ్రామాల జాబితా సమర్పించాలని ఆయన ఆదేశించారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 26-09-2024


## విధి లీల

ఒక వీధులు ఊడ్చే వ్యక్తికి రోజూ పని చేసి చేసి ఆ పని మీద విసుగొచ్చింది. ఊడ్చే చోట రోడ్డు పక్కన ఓ గుడి ఉంటే ఆ మెట్లపైన కూర్చుండి ప్రతి రోజూ "ఓ దేవుడా....

"నువు రోజూ హాయిగా పూజలందుకుంటూ ఉంటావు. నా బతుకు చూడు ఎంత కష్టమో... ఒక్క రోజు... ఒక్కటంటే ఒక్క రోజు నా పనిని నువ్వు చెయ్యి. నీ పనిని నేను చేస్తా!" అని దేవుడితో మొరపెట్టుకునేవాడు.

అయినా దేవుడు ఏమీ స్పందించలేదు రోజూ ఇలాగే అంటూ కొన్నాళ్ళకి విసిగిపోయి, నా పని చేయటం ఆ దేవుని వల్ల కూడా కాదు అంత శక్తి ఆయనకుంటే గనక ఈపాటికి ఎప్పుడో స్పందించేవాడు అని సవాలు విసిరాడు.

దేవుడు కూడా ఇతని మాటలు వినీ వినీ ఓ రోజు సరేనన్నాడు, "నా పని నువ్ చెయ్ నీ పని నేను చేస్తా, కానీ ఒక్క షరతు!" అన్నాడు దేవుడు.

"షరతు ఏమిటంటే నీ ముందుకొచ్చిన భక్తులు ఎవరేమన్నా నువ్వు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించ కూడదు, నోరు మెదపకూడదు." అన్నాడు దేవుడు.

"సరే" అన్నాడు మనోడు.

తెల్లారే సరికి మనోడు దేవుడి స్థానంలో కూర్చున్నాడు.

కాసేపటికి ఓ ధనిక భక్తుడు వచ్చాడు.

"దేవుడా... నేను మరో కొత్త వ్యాపారం మొదలు పెడుతున్నాను. ఇబ్బడి ముబ్బడిగా లాభాల వర్షం కురిపించు!" అంటూ ముందుకు వంగి దణ్ణం పెట్టాడు. దాంతో ధనవంతుని ముందు జేబులోని పర్సు కింద పడిపోయింది. అతను చూడకుండా వెళ్లిపోయాడు.

మనోడు.."ఒరేయ్...పర్సు పదిలేశావు చూసుకోరా..." అందామనుకున్నాడు. కానీ దేవుడు చెప్పింది గుర్తుకు తెచ్చుకుని మౌనంగా ఉండిపోయాడు.

ఇంకాస్సేపటికి ఓ పేదవాడు వచ్చాడు. "దేవా... నా దగ్గర ఒక్క రూపాయి మాత్రమే ఉంది. అది నీకు సమర్పించు కుంటున్నాను. దయచూడు తండ్రీ!" అంటూ మోకరిల్లాడు.

కళ్లు తెరిచేసరికి డబ్బులతో నిండిన పర్సు కనిపించింది. "ఇలా దయ చూపించావా తండ్రీ!" అని ఆ పర్సును తీసుకుని వెళ్లిపోయాడు.

"ఒరేయ్ దొంగా ఆ పర్స్ నీది కాదురా.... " అని అరుద్దామనుకున్నాడు మనోడు.

కానీ దేవుడు చెప్పింది గుర్తుకొచ్చి ఎలాగోలా తమాయించుకున్నాడు.

ఆ తరువాత ఒక నావికుడు వచ్చాడు.

"దేవుడా రేపు సముద్ర ప్రయాణం ఉంది. నన్ను చల్లగా కాపాడు స్వామీ" అన్నాడు.

అంతలోనే ధనిక భక్తుడు పోలీసులతో వచ్చాడు.

"నా పర్సు ఈ గదిలోనే పోయింది, నా తరువాత వచ్చింది ఇతడే. కాబట్టి ఇతడే నా పర్సును తీసుకుని ఉంటాడు, పట్టుకోండి!" అన్నాడు.

పోలీసులు అతడిని అరెస్టు చేసి తీసుకెళ్తుంటే, మనోడు సహించలేక పోయాడు, ఈ అన్యాయాన్ని ఎలాగైనా ఆపాలనుకున్నాడు, దాంతో ఉండబట్టలేక పోయాడు. దేవుడు పెట్టిన షరతు మర్చిపోయాడు, వెంటనే "ఒరేయ్ ఆగండ్రా... ఈ నావికుడు నిర్దోషి. పర్సు తీసుకున్న అసలు వ్యక్తి ఇంకొకడు. వాడు(పేదోడు) పర్సును తీసుకెళ్లాడు!" అని అరిచేశాడు.

దేవుడే చెబుతుంటే, ఇంకా సాక్ష్యాలెందుకని నావికుడిని వదిలేసి, పేదోడిని పట్టుకుని వెళ్లిపోయారు పోలీసులు.

సాయంత్రానికి వీధులు ఉడ్చేవాడు దేవుడి డ్యూటీ నుంచి దిగేశాడు. దేవుడు కూడా వీధులు ఊడ్చే డ్యూటీ నుంచి తన అసలు డ్యూటీకి వచ్చేశాడు.

"దేవుడా... ఇవ్వాల నేను ఎంత మంచి పని చేశానో తెలుసా..? నేను ఒక నిర్దోషిని అరెస్టు కాకుండా కాపాడాను. ఒక దోషిని అరెస్టు చేయించాను!" అన్నాడు మనోడు పెద్ద తోపులా.

"ఎంతపని చేశావోయ్. నిన్ను అసలు స్పందించొద్దన్నాను కదా... ఎందుకలా చేశావు?" అన్నాడు దేవుడు నిష్ఠూరంగా.

"అదేమిటి దేవుడా, మంచిపని చేసిన నన్ను నువ్వు మెచ్చుకుంటావను కున్నాను" అన్నాడు వీధులు ఊడ్చేవాడు బాధగా....

అప్పుడు దేవుడు మాట్లాడుతూ "ధనవంతుడు వ్యాపారంలో మోసాలు చేసిన మహా పాపాత్ముడు! వాడు అందరినీ దోచుకుంటాడు. వాడి డబ్బు కొంత పేదోడికి అందితే ధనవంతుడికి కొంచమైనా పుణ్యం వస్తుందని నేనే ఇదంతా చేయించాను. అలాగే ఆ పర్స్ లోని డబ్బులతో పేదోడి కష్టాలు కొన్నైనా తీరేవి. వాడు కొన్నాళ్లైనా ఆకలి దప్పులు లేకుండా ఉండేవారు.

ఇక నావికుడు తెల్లారితే సముద్రయానం చేయబోతున్నాడు. విధి లిఖితం ప్రకారం రేపు సముద్రంలో పెను తుఫాను వచ్చి వాడి పడవ మునిగి అందరూ చనిపోతారు, అదే నావికుడు అరెస్టై జైల్లో ఉంటే సముద్రయానం ఆగిపోయేది. వాడితో బాటు ఇంకొందరు ప్రయాణీకులు కూడా బతికిపోయేవారు.

ఇప్పుడు చూడు...

పేదోడు జైల్లో ఉన్నాడు.

ధనికుడు పాపాలు చేస్తూనే ఉన్నాడు.

నావికుడు చావబోతున్నాడు. ఎంత పని చేశావయ్యా నువ్వు..!" అన్నాడు దేవుడు.

దేవుడి ప్రణాళిక ఏమిటో ఎవరికీ తెలియదు.

కష్టంలా కనిపించేది వాస్తవానికి మేలు చేయొచ్చు.

తప్పులా కనిపించేంది నిజానికి ఒప్పై ఉండవచ్చు.

ఆయన ఆలోచనల లోతు, అవగాహన ఎత్తు అందుకోవడం మానవ మాత్రులకు సాధ్యం కాదు.

అందుకే ఏది జరిగినా మనమంచికే అనుకుంటూ భారమంతా భగవంతునికే అప్పగించి ఆయన స్మరణలో ఉండాలి అంతే....

జయ శ్రీ కృష్ణ చైతన్య ప్రభు నిత్యానంద శ్రీ అద్వైత గదాధర శ్రీవాసాది గౌర భక్త బృంద ఒకసారి చెప్పి

"హరే కృష్ణ హరే కృష్ణ
కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ
రామ రామ హరే హరే" కనీసం 108 సార్లు జపిస్తే ఒక మాల అంటారు హరే కృష్ణ సదా జపించండి సంతోషంగా ఉండండి!

## జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ ప్రణాళికలు సమర్పించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రధాన మంత్రి జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ ప్రణాళికలు సమర్పించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఆర్ జయ ఆదేశించారు. ప్రధాన మంత్రి జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పై వివిధ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లు, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ లో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కార్యదర్శి క్రింద ప్రణాళికలను గురువారం నాటికి సమర్పించాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యము, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై పూర్తి వివరాలను ఉండాలని ఆమె చెప్పారు. గిరి జనుల వైద్య సేవలకు ఉత్తమ ఆసుపత్రిని ఎంపిక చేసి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, పరికరాలపై తక్షణం ప్రతి పాదన సమర్పించాలని ఆమె సూచించారు. గిరిజన ప్రజలకు అవసరమగు సమాచారాన్ని వివిధ ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకొని అందించాలని చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీధర్, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి వై సత్యం నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయ పార్వతి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ ప్రభాకర్ రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ టీ జగన్మోహన్రావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి జి రవి, ఈపిడిసిఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ వేణుగోపాల్ నాయుడు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. 30246952, తేది. 19.09.2024

పని పేరు: WDG4/4D HHP లోకో మోటివ్స్ నందు అమర్చిన మేధ AC-AC కంట్రోల్ సిస్టమ్ కొరకు TCC మరియు పవర్ సప్లయి అసెంబ్లీ మాడ్యూల్ ఐటెంల సెట్. తనిఖీ చేయువారు: TPI

పరిమాణం: 1 సెట్

సూచన: మెటీరియల్ 180 రోజులలోగా సప్లయి చేయాలి.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 21.10.2024న 1500 గంటలు.

టెండరు డాక్యుమెంట్లు పూర్తి వివరములు లభించు వెబ్సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్ మేనేజర్, వాల్తేరు

PR-553/P/24-25


## IIPE ఇన్స్టిట్యూట్ లో "ఉచిత వైద్య శిబిరం"



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "స్వచ్ఛత హై సేవ" లో భాగంగా IIPE ఇన్స్టిట్యూట్ లో "ఉచిత వైద్య శిబిరం"నిర్వహించడం జరిగింది.

ఇందులో భాగంగా ఇన్స్టిట్యూట్ లో ఉన్న అన్ని డిపార్టుమెంటులు విద్యార్థులు ,స్టాఫ్,ఫ్యాకల్టీ అలాగే ఆంధ్రా యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ డిపార్టుమెంటు యొక్క విద్యార్థులు కూడా ఈ శిబిరం లో పాల్గొనడం జరిగింది.సుమారు 200 మంది ఈ శిబిరం లో ఉచితంగా వైద్యం పొందారు. అంతే కాకుండా ఉచితంగా మందులు కూడా పంపించేశారు.

ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ డైరెక్టర్. prof.శాలివాహన్, రిజిస్ట్రార్, శ్రీ. రాంపాల్ దివేది,

డిప్యూటీ రిజిస్ట్రార్ డా.మురళీకృష్ణ నోడల్ అధికారి. Dr.Rakha mondel కమిటీ సభ్యుడు శ్రీమూర్తి, Nss అధికారి, డా.జి.వెంకటేశ్వరరావు విద్యార్థులు, ఫ్యాకల్టీ, స్టాఫ్, పాల్గోవడం జరిగింది.

## తిరుమలలో మఠాలు, పీఠాల స్థలాలు టీటీడీ స్వాధీనం చేసుకోవాలి : హిందూ సంఘాలు డిమాండ్



రూమ్ బుకింగ్ లతో వ్యాపారము జోరుగా చేస్తున్న వివిధ మఠాల భవనాలు

విజయవాడ, (ఆర్ఎన్ఐ): తిరుమలలోని బ్రహ్మాండ నాయకుని మహాప్రసాదం లడ్డు లో పంది కొవ్వు, గొడ్డు మాంసపు కొవ్వు, చెప్పనూనెలను కలిపి తయారు చేసినట్లు ఆధారాలతో సహా మహా పాపం చేసినట్లు రుజువైనా ఇంతవరకు ఒకరిద్దరు చిన్న స్వాములు మినహా స్పందించని మఠంలు, పీఠంల అధిపతులెవరు స్పందించక పోవటంపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి.

ఎంతసేపు వారి ఘనం వారి మఠం అభివృద్ధి, గొప్పతనం ప్రచారం చేసుకోవటం తప్పా దేవదేవుడు కి లడ్డు నాణ్యత విషయంలోనూ, కొండపై గడచిన అయిదేళ్లల్లో జరిగిన అకృత్యాలు కనీసం యేనాడు వారు ప్రశ్నించక ద్రోహం చేశారని హిందూసంఘాలు ఆగ్రహిస్తున్నాయి.

హిందుత్వం పేరుతో హిందుత్వానికి అసలు సిసలు ప్రతినిధులుగా, ఎవరికివారే గొప్పవారిగా వ్యవహారిస్తూ తిరుమల కొండపై స్థలాలు తీసుకుని ఆశ్రమాల పేరుతో కల్యాణ మండపాలు, హొటల్ గదులు నిర్మించి సొమ్ము చేసుకుంటూన్నారని అగ్రహించారు.నిబంధనల ప్రకారం అక్కడ నిత్యం నిర్వహించాల్సిన ధార్మిక కార్యక్రమాలకు తిలోదకాలు ఇవ్వటము నిబంధనకు విరుద్ధం.

శ్రీవారి విషయము లో గత ఐదేళ్లు, ఇప్పుడు లడ్డు విష యంలో అస్సలు మాటలాడని మఠం, పీఠముల అధి పతులకు ఆలయ మర్యాదలు నిల్పి వేయాటమే కాదు హిం దుత్వపరిరక్షణ కోసం గాని , శ్రీవారికి జరుగుతున్న అన్యాయం అడ్డుకోవటం,జరిగిన లడ్డు మహా తప్పుకు ఇప్పటివరకు ముందుకు వచ్చి ఖండించకపోవటం వారు మతానికి చేస్తున్న ఘోరం. అలాంటి వారిని అస్సలు కొండపైకి రాకుండా నిషేదించి,వారి మఠాలు పీఠములకిచ్చిన స్థలాలు భవనాలు టీటీడీ స్వాధీనము చేసుకోవాలని హిందూ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## కెమెరా జర్నలిస్టు ఉదయ్‌కు ఆర్థిక సాయం చేసిన "వాసుపల్లి"



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆపదంటే సాయం మందించే దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , వైసిపి సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ సీనియర్ కెమెరా జర్నలిస్టు రోనంకి ఉదయ్ కుమార్ కు రూ. 5000 లను అందజేసి భరోసా కల్పించారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం నగదును అందజేశారు. గత కొద్ది రోజులుగా ఎడమ కాలు బోను సమస్యతో ఇబ్బంది పడుతున్న జర్నలిస్ట్ ఉదయ్ మెడికల్ ఖర్చులకు సాయం అందించి అండగా నిలిచారు. నియోజకవర్గ ప్రజలతో పాటు కష్టంలో ఉన్న పాత్రికేయులకు కూడా ఆర్థిక సాయం అందిస్తూ వాసుపల్లి గణేష్ కుమార్ తన ఉదారత చాటుకుంటున్నారు. సాయం అందించడం పట్ల పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కెమెరా జర్నలిస్టు ఉదయ్ ఆదుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇదా ప్రజాస్వామ్యం ?

టిఎస్ఆర్టిసి బస్సెస్‌లో స్త్రీ లకు ఉచితం అంటే .... స్త్రీ లందరికి సంతోషమే. మరీ మధ్య తరగతి....... మరి .....పేద వర్గానికి ఇది మంచి వరమే. మనలాంటి వారికీ .... ఇది హాస్యము. ఒక సారి ఈ క్రింద మెసేజ్ విపులంగా వుంది . చదవండి . ఏది సముచితమే మనకు ఓ అవగాహనా వస్తుంది .

### మీ డబ్బు ఎక్కడకు పోతోంది?!

మనసుని కదిలించే కళ్లు చెదిరే నిజం,చదివిన తర్వాత మీరు కూడా ఆశ్చర్యపోతారు... మీ డబ్బు ఎక్కడకు పోతుంది?!

మన భారతదేశంలో మొత్తం 4120 మంది ఎమ్మెల్యేలు మరియు 462 ఎమ్మెల్సీలు అంటే మొత్తం 4,582 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

ఒక్కో ఎమ్మెల్యే జీత భత్యంతో కలిపి నెలకు 2 లక్షలు ఖర్చు చేస్తారు.వేరే పదాల్లో నెలకు 91 కోట్ల 64 లక్షల రూపాయలు.

దీని ప్రకారం సంవత్సరానికి సుమారు 1100 కోట్ల రూపాయలన్నమాట.

భారతదేశంలో లోక్‌సభ మరియు రాజ్యసభతో కలిపి మొత్తం 776 మంది ఎంపీలు ఉన్నారు.

ఈ ఎంపీలకు జీతం భత్యంతో కలిపి నెలకు 5 లక్షలు ఇస్తారు.అంటే మొత్తం ఎంపీల జీతం నెలకు 38 కోట్ల 80 లక్షలు.

ఇక ప్రతి సంవత్సరం ఈ MP లకు జీత భత్యం కింద రూ.465 కోట్ల 60 లక్షలు ఇస్తారు.

అంటే భారతదేశంలోని ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు ప్రతి సంవత్సరం 15 వేల కోట్ల 660 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

ఇది వారి ప్రాథమిక వేతనం మరియు భత్యానికి సంబంధించిన విషయం. వారి నివాసం,జీవనం, ఆహారం,ప్రయాణ భత్యం, చికిత్స,విదేశీ విహార యాత్రలు మొదలైన వాటి ఖర్చు కూడా దాదాపు అదే.

అంటే ఈ ఎమ్మెల్యేలు, ఎంపీల కోసం దాదాపు 30 వేలకోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి.

ఇప్పుడు వారి భద్రతలో మోహరించిన భద్రతా సిబ్బంది జీతాన్ని పరిగణించండి.

ఒక ఎమ్మెల్యేకు ఇద్దరు అంగరక్షకులు మరియు ఒక సెక్షన్ హౌస్ గార్డు అంటే కనీసం 5 మంది పోలీసులు, అంటే మొత్తం 7 మంది పోలీసులు భద్రత కల్పిస్తారు.

7 గురు పోలీసుల జీతం సుమారుగా (నెలకు రూ. 35,000 చొప్పున) రూ. 2 లక్షా 45 వేలు.

దీని ప్రకారం 4582 మంది ఎమ్మెల్యేల భద్రతకు వార్షిక వ్యయం ఏడాదికి 9 వేలకోట్ల 62 కోట్ల 22 లక్షలు.

అదే విధంగా ఎంపీల భద్రత కోసం ఏటా 164 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

జెడ్ కేటగిరీ భద్రతా నాయకులు,మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రి భద్రత కోసం దాదాపు 16000 మంది సిబ్బందిని ప్రత్యేకంగా మోహరించారు.

దీని కోసం మొత్తం వార్షిక వ్యయం రూ.776 కోట్లు ఖర్చు.

ఇలా ప్రతి ఏటా దాదాపు 20 వేలకోట్ల రూపాయలు పాలక నేతల భద్రతకు వెచ్చిస్తున్నారు.

అంటే ఏటా కనీసం 50 వేలకోట్ల రూపాయలు రాజకీయ నాయకుల కోసం ఖర్చు చేస్తున్నారు.

ఈ ఖర్చులలో గవర్నర్ ఖర్చులు,మాజీ నాయకులు, పార్టీ నాయకులు,పార్టీ అధ్యక్షుల పెన్షన్,వారి భద్రత మొదలైనవి ఉండవు.

అది కూడా కలుపుకుంటే మొత్తం ఖర్చు దాదాపు 100 బిలియన్ రూపాయలు అవుతుంది.

ఇప్పుడు ఆలోచించండి.

మనం ప్రతి సంవత్సరం రాజకీయ నాయకుల కోసం 100 బిలియన్ రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నాము,పేద ప్రజలకు ప్రతిఫలంగా ఏమి లభిస్తుంది?

ఇదా ప్రజాస్వామ్యం?

(ఈ 100 బిలియన్ రూపాయలను మన భారతీయుల నుండి మాత్రమే పన్నుగా వసూలు చేయబడుతుంది.)

ఇక్కడ కూడా సర్జికల్ స్ట్రైక్ జరిగింది.భారతదేశంలో రెండు చట్టాలు చేయాలి.

**మొదటిది:**

ఎన్నికల ప్రచారంపై నిషేధం

నాయకులు టెలివిజన్ ద్వారా మాత్రమే ప్రచారం చేయాలి, ప్రచార ఖర్చు ఒకరికి 10వేలు మాత్రమే.

**రెండవది:**

నాయకుల జీతాలు, ఉచితాలు,సబ్సిడీలు మరియు అలవెన్సులపై నిషేధం విధించాలి

అప్పుడు కనబడుతుంది రాజకీయ నాయకుల్లో సేవ చేసే గుణం,దేశభక్తి ఎవరికి ఎంతుందో..

ప్రతి భారతీయుడు ఈ రాజకీయ నాయకుల అనవసర, అంతు లేని ఖర్చు,వ్యయానికి వ్యతిరేకంగా మాట్లాడాలి.

ఈ సందేశాన్ని వీలైనన్ని ఎక్కువ ఫేస్‌బుక్ మరియు వాట్సాప్ సమూహాలకు ఫార్వార్డ్ చేయడం ద్వారా మీ దేశభక్తిని పరిచయం చేసుకోండి.

గౌరవనీయులైన ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి గారికి దయచేసి అన్ని ప్లానింగ్స్ ఆపండి

ప్రతి పది కిలోమీటర్లకు పార్లమెంట్ హౌస్ లో లాంటి క్యాంటీన్ తెరవండి.

తగాదాలన్నీ అయిపోతాయి.

మీకు 29 /-కే ఫుల్ మీల్స్ లభిస్తుంది..

80% ప్రజల కోసం,ఇంటిని నడిపే పోరాటం గుర్తుంది..

సిలిండర్,రేషన్ తీసుకురావడం వుండదు.

మరియు ఇంటి ఆడపడుచు కూడా సంతోషంగా ఉంది.

చుట్టూ ఆనందం ఉంటుంది. అప్పుడు అందరి మద్దతు, అందరి అభివృద్ధి అంటాం.

అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు రూ.1కి కిలో గోధుమలు బియ్యం ఇవ్వాల్సిన అవసరం లేదు.

మధ్యతరగతి ప్రజలు తమ సొంత మార్గంలో తమ ఇంటిని నడపాలని ప్రధాన మంత్రి గారు చెప్పనవసరం లేదు.

దయచేసి కష్టపడి సంపాదించిన ఈ సమాచారాన్ని దేశంలోని ప్రతి పౌరునికి అందించ డానికి ప్రయత్నించండి.

ఇది అహంకారమా లేక మోసమా....లేక గుత్తాధి పత్యమా?

భారతదేశంలో ఆహార పదార్థాలు అతి తక్కువ ధరకు లభించే ప్రదేశం ఒక్కటే అదే ఢిల్లీ లో వున్న భారత పార్లమెంట్ లో ని క్యాంటీన్ లో...

టీ = రూ. 1
sup = రూ. 5.50
పప్పు = రూ. 1.50
ఆహారం = రూ. 2.00
చపాతీ = రూ. 1.00
చికెన్ = రూ. 24.50
దోస = రూ. 4.00
బిర్యానీ= రూ. 8.00
చేప = రూ. 13.00

ఈ వస్తువులన్నీ భారత పార్లమెంటు క్యాంటీన్‌లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఇవన్నీ పార్లమెంటు సభ్యులకు,ఎంపీలకు, అందులో పనిచేసే వారికి మనమందరం కలిసి కష్టపడి సంపాదించిన డబ్బులతో వారికి మనం ఇస్తున్న దాన ధర్మం.

ఆలోచించండి మనం వేసిన ఓట్లతో గెలిచి, దర్జాలు అనుభవిస్తూ మనం పెట్టిన భిక్ష తిని, మనం ఇచ్చే ఆరోగ్యం పొంది,మనం ఇచ్చే కార్లలో తిరుగుతూ వారి కుటుంబాలతో జల్సాలు చేస్తూ భోగభాగ్యాలు అనుభవిస్తూ మనకు మోసం చేస్తూ,మనకు ఇబ్బంది కలిగితే కంటి చూపుకు కూడా కనిపించని రాజకీయ నాయకుల జీవితం ఇది.

ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మరియు ఏ ఇతర ప్రజలు ఎన్నుకున్న నాయకులు పబ్లిక్ సర్వెంట్లు మాత్రమే.

ఈ విషయం మెదడులో పెట్టుకుని నాయకులు పని...కాదు...కాదు సేవ చేయాలి.

రోజుకు 30 లేదా 32 రూపాయలు సంపాదించే వాడు బికారి,పేదవాడు కాదని వారు భావించడానికి కారణం ఇదే.

ఎన్నో జోక్స్ ప్రతిరోజూ ఫార్వార్డ్ చేయ బడతాయి, మీ మొబైల్‌లో అన్ని నంబర్‌లను ఫార్వార్డ్ చేయండి మరియు భారతదేశ ప్రజలకు అవగాహన కల్పించండి.

మేరా భారత్ మహాన్ ఎవరి చేతుల్లో వుంది.

సేకరణ: పవర్ ఆఫ్ ఆర్టీఐ.

**Mrs. నిర్మలారవీంద్రారెడ్డి Advocate,
High Court of Telangana.**

# ఉదయాన్నే పచ్చి కొబ్బరి తినడం వలన ఉపయోగాలు

కొబ్బరితో ఎన్నో ఉపయోగాలు ఉన్న విషయం తెలిసిందే. ఇక కొబ్బరి నీళ్లతో డీహైడ్రేషన్ తొలగిపోవడంతో పాటు ఎలక్ట్రోలైట్స్ సమతౌల్యం చేకూరుతుంది. అయితే, ఉదయాన్నే పచ్చి కొబ్బరి తింటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు

**డయాబెటిస్‌పై అదుపు..**న్యూట్రిషనిస్టులు చెప్పేదాని ప్రకారం, ప్రతి 55 గ్రాముల పచ్చికొబ్బరిలో 9 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. దీని గ్లైసిమిక్ ఇండెక్స్ కూడా 42. దీంతో, కొబ్బరిలోని కార్బోహైడ్రేట్లను శరీరం నెమ్మదిగా గ్రహిస్తుంది. ఫలితంగా రక్తంలో గ్లూకోస్ స్థాయి అదుపులో ఉంటుంది. కొబ్బరిలోని మాంగనీస్, మెగ్నీషియమ్, విటమిన్ సీ, ఎల్- ఆర్జినైన్ వంటివన్నీ టైప్ 2 డయాబెటిస్ నియంత్రణలో తోడ్పాటునందిస్తాయి.

**సులువుగా బరువుతగ్గొచ్చు..**కొబ్బరిలో పీచు పదార్థం సమృద్ధిగా ఉంటుంది. దీంతో, కొబ్బరి తిన్నాక చాలా సేపు కడుపు నిండుగా అనిపించి మరేమీ తినబుద్ధి కాదు. దీంతో, బరువు దానంతట అదే అదుపులో ఉంటుంది. అయితే, కొబ్బరిలో కెలొరీలు, సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయని, కాబట్టి దీన్ని కూడా మితంగా తినాలని వైద్యులు చెబుతున్నారు.

**మలబద్ధకం నుంచి విముక్తి :**మలబద్ధకానికి కొబ్బరితో ఉపశమనం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులోని పీచు పదార్థం కారణంగా పేగుల్లో కదలికలు పెరిగి మలవిసర్జన సాఫీగా సాగిపోతుంది.



**రోగనిరోధక శక్తి బలోపేతం:**కొబ్బరిలో సెలీనియం, గాలిక్ యాసిడ్, కేఫిక్ యాసిడ్, కొమారిన్ వంటి రసాయనాలు ఉంటాయి. వీటిల్లో యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. దీంతో, రోగనిరోధక శక్తి బలోపేతమై అంటువ్యాధుల నుంచి పూర్తి రక్షణ లభిస్తుంది. కొబ్బరిలోని మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ అనే కొవ్వులకు యాంటీఫంగల్, యాంటీవైరల్ గుణాలు ఉంటాయి. ఇవన్నీ రోగాలను దరిచేరనివ్వవు.

**డీహైడ్రేషన్ నుంచి విముక్తి:**డీహైడ్రేషన్ నుంచి విముక్తి పొందేందుకు నీటి తరువాత అంతటి మెరుగైనది కొబ్బరి నీరే! వాంతులు, విరేచనాలు, అతిగా చెమట పట్టడం వంటివాటితో శరీరంలో కోల్పోయిన లవణాలన్నీ కొబ్బరి నీటితో తిరిగి లభిస్తాయి. కొబ్బరిని చిన్న చిన్న ముక్కలుగా తరుక్కుని తినొచ్చు. ఇది నచ్చని వారు కొబ్బరి తురుమును కూడా ఎంజాయ్ చేయొచ్చు. కొబ్బరి తురుమును బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# దేవ్వునిపై మనకున్న భక్తిని వివరించే మంచి సారాంశం గల ఓ నీతి కథ

ఒక రాజ్యంలో ఒకరాజు ఉండేవాడు. అతడికి న్యాయం అంటే చాలా ఇష్టం, అందరి కష్ట సుఖలు తెలుసుకొని మంచిగా పరిపాలన కొనసాగించేవాడు. ప్రజలంటే చాలా వాత్సల్యము కలవాడు. ధర్మ స్వభావం కలవాడు. అతడు నిత్యం భగవంతుడిని ఎంతగానో ప్రార్థించేవాడు. రోజు చాలా శ్రద్ధగా భగవంతుని పూజ, స్మరణం, నామజపం చేసుకునే వాడు.

ఒకరోజు భగవంతుడు ఆ రాజుకి ప్రసన్నుడై అతడికి దర్శనం ఇచ్చి ఇట్లా అన్నాడు.

"రాజా, నీ భక్తిని మెచ్చుకోలేక పోతున్నాను, నేను చాలా సంతోషపడ్డాను. నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పు."

అప్పుడు ప్రజలంటే ఎంతో ప్రేమగల ఆ రాజు ఇట్లా అన్నాడు.

"భగవాన్, నా దగ్గర నీవిచ్చిన సిరి సంపదలన్నీ ఉన్నాయి. నీ కృపవల్ల నా రాజ్యంలో అన్ని సుఖ సంతోషాలు ఉన్నాయి. అయినప్పటికి నాకు ఒకటే కోరిక! ఏంటంటే మీరు నాకు కనిపించినట్టే, మీ దర్శన భాగ్యంతో నన్ను ధన్యుణ్ణి చేసినట్టే, నా రాజ్యంలోని ప్రజలందరినీ కూడా కృపతో మీ దర్శన భాగ్యంతో ధన్యులను చేయండి. వారికి మీ దర్శనాన్ని ఇవ్వండి మహాప్రభు.."

భగవంతుడు రాజును చూసి "ఇది సంభవం కాదు కదా.." అని ఏదో చెప్పబోయాడు. కాని రాజు మాత్రం చాలా పట్టుబట్టి "ఈ కోరికను తీర్చవలసిందే స్వామి" అన్నాడు.

భగవంతుడు చివరకు తన ప్రియ భక్తుడికి లొంగక తప్పలేదు. ఆయన చివరకు ఇలా అన్నాడు "సరే, రేపు నీ ప్రజలందరిని తీసుకుని ఆ కొండ దగ్గరకు రా! నేను ఆ కొండమీద అందరికీ దర్శనమిస్తాను."

అప్పుడు రాజు అది విని చాలా ప్రసన్నుడై, భగవంతుడికి ఎంతో ధన్యవాదాలు చెప్పుకుని, మరుసటిరోజు తన నగరంలో దండోరా వేయించాడు.

"రేపు అందరు కొండ దగ్గరకు రాజుగారితో పాటు వచ్చి చేరవలసిందేనని, అక్కడ మీకందరికి కూడా ఆ భగవంతుడు దర్శనం ఇస్తాడు, ఇది రాజుగారి ఆజ్ఞ!"

రెండవ రోజు రాజుగారు తన ప్రజలందరిని తీసుకుని కొండవైపు నడవడం ప్రారంభించాడు, నడుస్తూ నడుస్తూ ఉండగా కొండ దారిలో ఒకచోట రాగి నాణేల నిధి కనిపించింది. ప్రజలలో కొంతమంది అటువైపు పరిగెత్తటం మొదలుపెట్టారు.

అప్పుడు జ్ఞాని అయిన ఆ రాజు వారి అందరిని సమాధానపరచి, "అటువైపు ఎవరు దృష్టి పెట్టవద్దు, ఎందుకంటే.. మీరు అందరూ భగవంతుడిని కలవటానికి వెళు తున్నారు. ఈ రాగి నాణాల వెనకాలపడి, మీ అదృష్టాన్ని కాలతన్ను కోకండి." అన్నాడు.

కానీ లోభం ఆశవల్ల వశీభూతులైన ప్రజలు కొంతమంది రాగి నాణేల దగ్గరే ఆగిపోయి ఆనాణేలను మూటకట్టుకుని తిరిగి తమ ఇంటివైపు వెళ్ళిపోయారు.

వాళ్ళు మనసులో ఇలా అనుకున్నారు. 'మొదట ఈ రాగి నాణాలను ఇంటికి చేర్చుకుందాము. భగవంతుడిని మనం తర్వాతైనా చూసుకోవచ్చు కదా' అని!

రాజు మాత్రం ముందుకు సాగాడు. కొంతదూరం పోయాక అందరికి ఒకచోట వెండి నాణేల కొండ నిధి కనిపించింది. మిగిలిన ప్రజలలో కొందరు అటువైపు పరిగెత్తారు.

వెండి నాణేలను మూట కట్టుకుని ఇంటివైపు వెళ్ళిపోయారు. వాళ్ళకు ఈ అవకాశం మళ్ళీ మళ్ళీ దొరకదు అని అనిపించింది. 'వెండి నాణేలు మళ్ళీ దొరుకుతాయో లేదో తెలియదు, భగవంతుడు అయితే మళ్ళీ అయినా దొరుకుతాడు కదా!'అనిపించింది.

ఈ విధంగా కొంత దూరం వెళ్లిన తర్వాత అందరికి విచిత్రంగా బంగారపు నాణేల నిధి కనిపించింది.ప్రజలలో ఇక మిగిలినవారంతా, రాజు బంధువులతో సహా అటువైపే ఆశగా పరుగెత్తడం మొదలుపెట్టారు.

వాళ్ళు కూడా ఇతరులలాగే ఈ నాణేలను మూటలు కట్టుకొని సంతోషంగా తిరిగి చూడకుండా వెళ్ళిపోయారు.

ఇంక కేవలం రాజు, రాణి మిగిలారు. రాజుగారు రాణితో అన్నాడు.

"చూడు, ఈ ప్రజలు ఎంత ఆశపోతులో...! భగవంతుడి నిజ దర్శనం లభించటం అంటే ఎంత గొప్ప విషయమో వీరికి తెలియటంలేదు! భగవంతుని ఎదుట ఈ మొత్తం ప్రపంచంలోని ధనమంతా కూడా ఒకలెక్కకాదే!"

నిజమేనని రాణి కూడా రాజుగారి మాటలను సమర్థించింది. వారిద్దరు ముందుకు సాగారు.కొంతదూరం వెళ్లాక రాణికి, రాజుకు ఏడురంగులలో దగదగ మెరుస్తూ వజ్రాల నిధి కనిపించింది. ఇక రాణిగారు కూడా వాటిని చూసిన తర్వాత ఆగలేకపోయింది. ఆమె వజ్రాల పట్ల ఆకర్షణ వల్ల అటువైపు పరిగెత్తి, వజ్రాలన్నింటినీ మూట కట్టుకోవటం ప్రారంభించి, "మీరు త్వరగా వెళ్ళిరండి, నేను మీరు వచ్చేలోపు వీటన్నింటిని పోగుచేసి ఉంచుతాను" అంది.

అదిచూసి రాజు ఎంతో బాధపడ్డాడు. మనసు విరక్తి చెంది, చాలా బరువైన మనసుతో ఒక్కడే ఒంటరిగా ముందుకు సాగాడు.

నిజంగా అక్కడ భగవంతుడు నిలబడి ఉన్నాడు. రాజును చూస్తూనే భగవంతుడు చిరునవ్వుతో అడిగాడు.

"ఎక్కడ ఉన్నారు నీ ప్రజలు, నీ యొక్క బంధువులు? నేను ఎప్పటి నుంచో.. ఇక్కడే నిలబడి మీ అందరికోసం ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తూ ఉన్నాను."

రాజుగారు చాలా సిగ్గుతో, భగవంతుని ముందు తలదించుకున్నాడు.

ఇది చూసి అప్పుడు భగవంతుడు రాజుకు ఈ విధంగా వివరించాడు.

"ఓ రాజా, ఎవరైన సరే తమ జీవితంలో భౌతిక సంసారిక లాభాలను నాకంటే ఎక్కువ అని వారు భావిస్తారో వారికి ఎప్పటికి నేను లభించను, కనిపించను! వారు నా స్నేహాన్ని కానీ కృపను కానీ ఎన్నటికీ పొందలేరు!"

# కునుకు సూత్రాలు

పిల్లలే కాదు, చాలామంది పెద్దవాళ్లూ పగటిపూట కునుకు తీస్తుంటారు. పిల్లలు ఆయా విషయాలను నేర్చుకోవటం, మెదడు ఎదుగుదలలో కునుకు కీలకపాత్ర పోషిస్తుంది. క్రమం తప్పకుండా కునుకు తీసే పిల్లలు తాము నేర్చుకున్న విషయాలను బాగా గుర్తుపెట్టుకుంటారు. అవసరమైనప్పుడు సమర్థంగా గుర్తుతెచ్చుకుంటారు. స్వల్ప కాల జ్ఞాపకాలు పిల్లల్లో అంత ఎక్కువగా నిల్వ ఉండవు. అందువల్ల మెదడు పునరుత్తేజం పొందటానికి వీరికి తరచూ నిద్ర అవసరం. అయితే కునుకు పిల్లలకే పరిమితం కాదు. పెద్దవాళ్లకూ ఇది అవసరమని అధ్యయనాలు చెబుతుండటం ఆశ్చర్యకరం.

**సోమరితనం కాదు:**పగటి పూట కునుకు తీయటాన్ని కొన్నిసార్లు సోమరితనంతో పోలుస్తుంటారు. కానీ నిజానికిది ఆరోగ్యకరం. ఇటీవల కొన్ని ఆఫీసుల్లో 'కునుకు గదులు' కూడా ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి ఆలస్యంగా నిద్రించినప్పుడో, ఉదయం అలసటగా అనిపించినప్పుడో అప్పుడప్పుడూ పగటి పూట మంచం మీద ఒరగటం మామూలే. కొందరు అలవాటుగానూ క్రమం తప్పకుండా కునుకు తీస్తుంటారు. ఇదొక ఆరోగ్యకరమైన అలవాటని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది హుషారు కలిగిస్తుంది, జ్ఞాపకశక్తిని మెరుగు పరుస్తుంది. కునుకు తర్వాత అంకెలు, పదాలను బాగా గుర్తుకు తెచ్చుకుంటున్నట్టు పరీక్షల్లో తేలింది. చంచల స్వభావం గలవారు మరింత ప్రశాంతంగా ఉంటున్నట్టు, చిరాకు పడటం తగ్గుతున్నట్టూ బయటపడింది.



**మెదడు హుషారు :**మన మెదడు రసాయన సంకేతాలతో పని చేస్తుంది. ఇవి రోజు గడుస్తున్నకొద్దీ, వయసు మీద పడుతున్నకొద్దీ తగ్గుతుంటాయి. కాసేపు కునుకు తీస్తే మెదడు పునరుత్తేజిత మవుతుంది. మతిమరపు త్వరగా రాకుండానూ చూస్తుంది.

**అలసట దూరం :**అలసట ప్రమాదకరంగా పరిణమించొచ్చు. ముఖ్యంగా వాహనాలు నడుపు తున్నప్పుడు లేదా భారీ యంత్రాలతో పనిచేస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం అదుపు తప్పినా ప్రమాదాల బారినపడొచ్చు. కొద్దిసేపు కునుకు తీస్తే ఇలాంటివి నివారించుకోవచ్చు. ఎందుకంటే దీంతో ప్రతిస్పందించే వేగం పెరుగుతుంది. ఎక్కువ దూరాలు ప్రయాణం చేయాల్సినప్పుడు బయలు దేరటానికి ముందు కొద్దిసేపు మంచం మీద వాలితే నిద్రలేమి, అలసట దరిజేరకుండా చూసుకోవచ్చు.

**నిరోధకశక్తి ఉత్తేజితం :**ఇన్‌ఫెక్షన్, వాపు త్వరగా తగ్గటానికి కునుకు తోడ్పడుతుంది. రోగనిరోధక శక్తీ పుంజుకుంటుంది. అందుకే జబ్బుల బారినపడ్డవారిని విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెబుతుంటారు.

**గుండెకు మేలు:**గుండె ఆరోగ్యానికి కునుకు మేలు చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. ముఖ్యంగా మున్ముందు ఒత్తిడిని కలిగించే ఘటనలను ఎదుర్కోవాల్సి వస్తే రక్తపోటు బాగా అదుపులో ఉంటుంది.

**అయినా జాగ్రత్తగానే..**ఉదయం నిద్ర లేచాక సుమారు 6 నుంచి 8 గంటల తర్వాత కునుకు తీయటం మంచిది. ఎందుకంటే అప్పటి వరకూ అప్రమత్తంగా ఉండటానికి తోడ్పడిన కార్టిజోల్ హార్మోన్ మోతాదులు తగ్గుతాయి. కునుకు తీసినప్పుడు నిజంగా నిద్రపట్టకపోయినా.. సగం నిద్ర, సగం మెలకువతో ఉన్నా కూడా మంచి విశ్రాంతి లభిస్తుంది. సృజనాత్మకత మరింత పెరుగుతుంది. సమస్య పరిష్కార సామర్థ్యం మెరుగవుతుంది. అయితే కొన్ని జాగ్రత్తలను గుర్తుంచుకోవటం తప్పనిసరి.

కొందరికి 10-15 నిమిషాల నిద్రే సరిపోతుంది. కొందరికి ఎక్కువ సమయం అవసరపడొచ్చు. ఏదేమైనా 90 నిమిషాల కన్నా ఎక్కువసేపు పగటి నిద్ర మంచిది కాదు. 30-40 నిమిషాల కునుకు ఉత్తమం.

రెండు గంటలు, అంతకన్నా ఎక్కువసేపు పగటిపూట పడుకుంటే నిద్ర స్తబ్ధత (స్లీప్ ఇనెర్షియా) తలెత్తుతుంది. ఇందులో పక్షవాతం లాంటి భావన కలుగుతుంది. మరీ ఎక్కువగా నిద్రిస్తే మత్తుమత్తుగా అనిపిస్తుంది. పనుల్లో చురుకుదనం తగ్గుతుంది.

మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల్లోపు కునుకు తీస్తే పనుల్లో నైపుణ్యం మెరుగవటమే కాదు, కాఫీ కన్నా ఎక్కువ ప్రభావం చూపుతుంది.

మధ్యాహ్నం 3 గంటల తర్వాత కునుకు తీయొద్దు. ఇది రాత్రిపూట సరిగా నిద్ర పట్టకుండా చేస్తుంది.

కడుపు నిండా తిన్న వెంటనే నిద్రకు ఉపక్రమించొద్దు.

# చల్లని వాతావరణంలో జలుబు నుంచి కాపాడే మూలికలు

జలుబు, ఫ్లూ సీజన్ శీతాకాలం చివరి వరకు ఉంటుంది. జలుబు సాధారణంగా మామూలే అయినప్పటికీ, ఇది రోగనిరోధక వ్యవస్థకు సవాలు విసురుతూ ఎక్కువగా చికాకు కలిగిస్తుంది. ఎన్ని మందులు వాడినా అప్పటికి తగ్గినట్టే అనిపిస్తుంది కానీ అది తాత్కాలికం మాత్రమే..మామూలు ఇంగ్లీషు వైద్యంతో విసిగిపోయినవారు అప్పుడప్పుడు ఆయుర్వేదం వైపు చూస్తూ ఉంటారు. ఇలా అస్తమానూ జలుబు, దగ్గుల బారిన పడేవారు ఈ చికిత్సలో సహాయపడే మూలికా ఔషధాలను ఆహారంలో చేర్చుకోవచ్చు.



**శీతాకాలంలో కలిగే రుగ్మతల నుంచి ఉపశమనం..**

1. **తులసి:**తులసి శీతాకాలపు ఔషదం. ఇది గొప్ప సుగుణాలు కలిగి ఉంది. తులసిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీలు ఉన్నాయి. దీని వల్ల శీతాకాలంలో కనిపించే వ్యాధులకు తులసి చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ముఖ్యంగా జలుబునుంచి ఉపశమనం కలిగించడంలో ముందుంటుంది.

2. **సపిస్తాన్ ( నక్కెరి పండ్లు):**లాసోరా, లిసోడా, గోండి, నరువిలి, సబెస్తాన్ ప్లం అని భారతదేశమంతటా కనిపించే ఈ చెట్టుకు ఉన్న కొన్ని సాధారణ పేర్లు. చెట్టు వివిధ భాగాలు అంతర్గతంగా, బాహ్యంగా ఔషధ ప్రయోజనాల కోసం ప్రాచీన కాలం నుండి ఉపయోగిస్తున్నారు. దీనినే సపిస్తాన్, కోర్డియా మిక్సా అని కూడా పిలుస్తారు, సాధారణ జలుబు, దగ్గుతో సహా ఎగువ శ్వాసకోశ ఇబ్బందులకు చికిత్స చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. ఈ హెర్బ్ యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, నొప్పి నుంచి ఉపశమనం కలిగించే లక్షణాలను కూడా కలిగి ఉంది.

3. **అమల్టాస్ (రేల పండ్లు) :**రేల చెట్టు ఆయుర్వేదంలో ఔషధ వృక్షంగా ఉపయోగిస్తారు. వీధుల్లో కనిపించే 'గోల్డెన్ షవర్' లేదా లాబర్నమ్ చెట్లు ఈ చెట్టు మూలికను వైద్యంలో ఉపయోగిస్తారు. ఈ మొక్కల విత్తనాలు, పువ్వులు కూడా ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. బెరడు, కాండం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇందులోని అమల్టాస్ ఎక్స్‌ట్రాక్ట్ జ్వరాన్ని, గొంతులో కలిగే అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తుంది., మంట, ఛాతీలో ఇబ్బందిని తగ్గిస్తుంది. గజ్జి, దురద, అలెర్జీ వంటి చర్మ సమస్యలను తగ్గించడానికి రేల చెట్టు సహాయపడుతుంది. బీన్స్ లాగా ఉండే ఈ రేల పండ్లను పేస్ట్ గా చేసి గజ్జి, దురద ఉన్న చోట అప్లై చేయాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో కూడా ఈ రేల చెట్టు మంచి పాత్ర పోషిస్తుంది. ఈ చెట్టు బెరడులో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోదక శక్తిని పెంచడమే కాకుండా.. సీజనల్ వ్యాధుల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

4. **ఉన్నాబ్ (రేగి పండ్లు):** ఉన్నబ్, బెర్ అని, కాశీరేగి అని పిలుస్తాం. దీనిని ఎండిన పండుని వైద్యంలో వాడతారు. దీనిని ఇండియన్ జుజుబ్ లేదా కామన్ జుజుబ్ అని కూడా పిలుస్తారు. ఇది దగ్గు నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది. అలాగే శ్వాసకోశ వ్యవస్థను శాంతపరుస్తుంది. ఈ పండులో విటమిన్ సి అధికంగా ఉంది, ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

5. **ములేతి (అశ్వగంధ) :** ములేతి లేదా లైకోరైస్ ఇది గొంతు నొప్పిని నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది, ఇదే కాదు ఈ మూలికతో ఇంకా అనేక ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయి. అశ్వగంధ యాంటీవైరల్ ఏజెంట్‌లుగా పనిచేసే రెండు రసాయన భాగాలను కలిగి ఉంది. ములేతికి శరీరం లోపల ఇన్‌ఫెక్షన్లు వ్యాపించకుండా నిరోధించే శక్తి ఉంది.

# మతిమరుపు

ఎప్పుడో అప్పుడు ఏదో ఒకటి మరచిపోవటం మామూలే. వయసు మీద పడుతున్నకొద్దీ ఈ ధోరణి పెరుగుతూ వస్తుంటుంది కూడా. వృద్ధులైతే కొత్త సమాచారాన్ని గుర్తుంచుకోవటానికే కాదు, ఆ జ్ఞాపకాలను పదిల పరచుకోవటంలోనూ ఇబ్బంది పడుతుంటారు. జ్ఞాపకాలు ఎలా తాజాగా అవుతాయి, వయసుతో పాటు ఈ సామర్థ్యం ఎందుకు గతి తప్పుతుందనేవి ఇంకా పూర్తిగా తెలియవు. ఈ నేపథ్యంలో పెన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు కొత్త విషయాన్ని గుర్తించారు. వయసుతో ముడిపడిన జ్ఞాపకశక్తి లోపాలకు హిస్టోన్ డీఅసిటీలేజ్ 3 (హెచ్‌డీఏసీ3) అనే ఎంజైమ్ దోహదం చేస్తున్నట్టు కనుగొన్నారు. దీన్ని నిలువరించినప్పుడు ఎలుకల్లో కొత్త సమాచారాన్ని ఇముడ్చుకునే సామర్థ్యం పెరగటం, చిన్న వయసు ఎలుకల మాదిరి నైపుణ్యాన్ని ప్రదర్శించటం గమనార్హం. వృద్ధాప్యంలో విషయ గ్రహణను మెరుగుపరిచే సమర్థ మందుల ఆవిష్కరణకిది దారితీయగలదని భావిస్తున్నారు. మనలో చాలా జ్ఞాపకాలు ఎప్పటికప్పుడు తాజాగా అవుతుంటాయి. అప్పటికే తెలిసిన సంగతులు నిరంతరం పదిలమవుతూ, కొత్త జ్ఞాపకాలు మార్పుచెందుతూ వస్తుంటాయి. ఈ ప్రక్రియకు సంబంధించి కణ స్థాయిలో ఏం జరుగుతోందో అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. జ్ఞాపకాలు ఏర్పడటానికి, అవి తాజాగా అవటానికి ఒకే రకం ప్రక్రియలు దోహదం చేస్తున్నాయా? లేకపోతే జ్ఞాపకాలు తాజాగా అవటం ప్రత్యేకంగా సాగుతోందా? అనేది కనుగొనటంలో తాజా అధ్యయనంతో ముందడుగు పడింది. సాధారణంగా జ్ఞాపకాలు ఏర్పడినప్పుడు వాటిని పదిల పరచుకోవటానికి మెదడు తనను తాను తిరిగి సర్దుకుంటుంది. ఏదైనా కొత్త సమాచారాన్ని గ్రహించినప్పుడు పాత జ్ఞాపకం నిల్వ నుంచి బయటకు వస్తుంది, బలహీనమవుతుంది. కొత్త విషయాన్ని నేర్చుకున్నాక కొత్త నాడీకణాలు వ్యవస్థీకృతమవుతాయి. తాజాగా అయిన జ్ఞాపకం స్థిరీకరించుకొని, తిరిగి నిల్వ



ఉంటుంది. ఈ సామర్థ్యం వయసు మీద పడుతున్నకొద్దీ తగ్గుతుంది. ఈ ప్రక్రియ మీద హెచ్‌డీఏసీ3 ప్రతికూల ప్రభావం చూపుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు.

# మీ వినికిడి శక్తి కోల్పోకుండా ఉండాలంటే?

జీవితాన్ని పరిపూర్ణంగా ఆస్వాదించాలంటే వినికిడి శక్తి అవసరం. ఇది కోల్పోయినా, తగ్గినా మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది. డిప్రెషన్, ఆందోళన, ఆత్మవిశ్వాసం కోల్పోవడం వంటివి జరుగుతాయి. సాధారణంగా మనుషులు 85 డెసీబెల్స్ వరకూ ధ్వని వినగలుగుతారు. అంతకుమించి శబ్ద తీవ్రత వినికిడి శక్తిని తగ్గిస్తుంది. కాబట్టి, ఇది కలకాలం నిలిచుండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు ,

బయటకు వెళ్లినప్పుడు వెంట ఇయర్ ప్లగ్స్ తీసుకెళ్లాలి. శబ్దం భరించలేనిదిగా ఉన్నప్పుడు చెవుల్లో ఇయర్ ప్లగ్స్ పెట్టుకోవాలి. దీంతో, వినికిడి శక్తిని కాపాడుకోవచ్చు.



జలుబు, ముక్కు దిబ్బడ వంటివి వేధిస్తున్నప్పుడు విమానప్రయాణాలు చేయకూడదు. విమానం ఎత్తుకు చేరినప్పుడు ముక్కులోని గాలి ఒత్తిడిలో మార్పులు వస్తాయి. ఇవి చెవుల్లోని ఒత్తిడిపై కూడా ప్రభావం చూపుతాయి. ఈ సమస్య రాకుండా ఉండేందుకు ప్రయాణాలకు అనుకూలమైన ఇయర్ ప్లగ్స్ వాడాలి.

ఇయర్ బడ్స్ పెట్టుకుని పెద్ద శబ్దంతో పాటలు వినకూడదు. ఇయర్ బడ్స్ పెట్టుకున్నా గదిలోని ఇతర శబ్దాలు వినబడే స్థాయిలో పాటల శబ్దం ఉండాలని నిపుణులు చెబుతున్నారు. కాటన్ బడ్స్‌తో చెవిని శుభ్రం చేసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటప్పుడు ప్రమాదవశాత్తూ చెవిలో బడ్స్ విరిగి అక్కడే ఉండిపోతే ఇన్ఫెక్షన్లు వస్తాయి. ఫలితంగా వినికిడి శక్తి సన్నగిల్లుతుంది. కొన్ని సందర్భాల్లో శాశ్వతంగా వినికిడి శక్తి కోల్పోయే అవకాశం కూడా ఉంది.

## సూక్తులు

గొప్పగా జీవించడం అంటే ఆడంబరంగా జీవించడం కాదు, ఆనందంగా జీవించడం

నీతులు బోధించడం కాదు ఆచరించి చూపాలి

అవసరాల కోసం కలిసే స్నేహాలు, బంధాలు ఎప్పటికి నిలబడవు

# అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయండి



పాడేరు: జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ అధికారులతో ప్రత్యక్షంగాను, రంపచోడవరం, చింతూరు డివిజన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ను పనుల పురోగతిపై సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించిన వంద రోజులలో పూర్తి చేయవలసిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో చేపట్టిన మల్టీ పర్పస్ భవనాలు, జన్ మన్ పథకంలో మంజూరు చేసిన పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. భవన నిర్మాణాలు, గోకుల షెడ్లులు, బర్త్ వెయిటింగ్ హాల్సు, సిసిడిపి పనులన్నింటికి నిధులు వస్తాయని జాప్యం లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ పాడేరు డివిజన్కు ఏడు బర్త్ వెయిటింగ్ హాల్సు, అరకు వ్యాలీ డివిజన్కు ఏడు మంజూరు చేసామని పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి 170 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 45 పనులు పూర్తి చేసారని మిగిలిన పనులు నవంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. 72 బిటి రోడ్లలో 14 పూర్తి చేసారని మిగిలిన రోడ్లు పనులు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు.పాడేరు

పిఐయు విభాగంలో లో 28 కి 6పనులు పూర్తయ్యాయని అన్నారు. 22 సిసి రోడ్లకు 12 పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రహదారులు భవనాల శాఖ కు రూ.138 లక్షలతో 26 పనులు అప్పగించడం జరిగిందన్నారు. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఎస్ యం ఐ కి 146 పనులు మంజూరు చేయడం జరిగిందని మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

**క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల ప్రతి స్పందన సేకరణ**

స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్-24 లక్ష్య సాధన కోసం ప్రతీ ఒక్కరు భాగ స్వామ్యం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తోందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేడం ద్వారా స్వర్ణాంధ్రా ఏ 2047 ప్రజల ప్రతి స్పందన సేకరించాలని చెప్పారు. పేదరికం లేని సమాజం, నైపుణ్యం గల యువత, అందరికీ ఆరోగ్యం, సుసంపన్నమైన సమాజం ఉండాలని కోరుతూ ప్రభుత్వం స్వర్ణ అంధ్ర 2047 దార్శనిక ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు అధికారులు ప్రజల నుండి అభిప్రాయసేకరణ చేయాలని స్పష్టం చేసారు.

**పర్యాటక సేవలపై ప్రజలకు అవగాహన**

ఈనెల 27 వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని అన్ని పర్యాటక ప్రాంతాలలో నిర్వహించాలని చెప్పారు. పర్యాటక రంగంలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాలలో మెరుగైన పారిశుధ్యాన్ని పాటించాలని అన్నారు. పాఠశాలలో యువ టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. శానిటేషన్ పనులు చేసే టప్పుడు స్థానిక వ్యాపారులను, వాణిజ్య సంస్థలను, ప్రజలను భాగ స్వామ్యం చేయాలని అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను అక్టోబరు 2 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీరించిన ఫిర్యాదులు పరిష్కారాని అధికారులు చొరవ చూపించాలని స్పష్టం చేసారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా టూరిజం అధికారి దాసు, 22 మండలాల ఎంపిడి ఓలు వర్చువల్గా పాల్గొన్నారు.

# జీవీఎంసీ కమిషనర్ దృష్టికి 41 వ వార్డు సమస్యలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిధి 41 వ వార్డు ఉన్న పలు సమస్యలపై మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ.. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ కి వినత పత్రం అంద జేశారు. ఆయన ఛాంబర్ లో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను వారి దృష్టికి తీసుకువెళ్లారు. వీధి దీపాలు వెలగకపోవడంతో వృద్ధులు, మహిళలు పాదాచారులు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. సుబ్బలక్ష్మి నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న డ్రెయిన్ పూడిక వలన వర్షాకాలంలో పొంగి రోడ్డు మీదకి ప్రవహిస్తుందని అన్నారు. ఆ పూడికలు వెంటనే తొలగించాలని కోరారు. అలాగే కుక్కల బెడద ఎక్కువగా ఉన్న కారణంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు. వాటిలో సానిటేషన్ మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ జీవీఎంసీ కమిషనర్ కు వివరించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

దేవస్థానం లడ్డు నెయ్యి పై సిబిఐ వెయ్యి
అని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్లు నిరసన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు నెయ్యి పై సిబిఐ వెయ్యి అని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్లు నిరసన తెలియచేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొలగని శ్రీనివాస్ , నియోజక వర్గం పరిశిలకు మోలి అప్పారావు డిప్యూటీ మేయర్ జియ్యాణి శ్రీధర్ , కార్పొరేట్లు కొండా బాబు , ఉమ్మడి స్వాతి దాస్ , అక్కరమని రోహిణి , మొలి లక్ష్మి , గేదల లావణ్య , నక్కేలా లక్ష్మి పద్మ రెడ్డి , చెన్న జానకి రామ , గుండప నాగేశ్వర్ రావు, కోడిగుడ్ల పూర్ణిమ , రేయ్యి వెంకట రమణ, బరకత్ అలి, శశికళ, పివి సురేష్, బల్ల లక్ష్మణ్, గుడివాడ సాయి అనుష , మండపడి సునీత పాల్గొన్నారు.

# ఆదివాసులారా బినామీలుగా ఉండొద్దు - యజమానులుగా మారండి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): బుధవారం అరకు లోయలో జరిగిన ర్యాలీ విజయవంతం అయింది ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ అరకులోయ మండల కన్వీనర్ సమర్ధి గోపాల్ మాట్లాడుతూ ఆదివాసేతరుల అక్రమ నిర్మాణాలు, రెవెన్యూ అధికారుల అక్రమణదారులకు కొమ్ముకాసే విధానాలకు నిరసనగా బుధవారం ఆరుకులోయ మండల కేంద్రంలో జరగనున్న ర్యాలీ, బహిరంగ సభ విజయవంతంగా కొనసాగిందనీ ఏజెన్సీలో బినామీ దారులను నమ్మొద్దని నమ్మి గిరిజనులు మోసపోవద్దని నినాదాలు చేశారు. ఆరుకులోయలో కాపుగంటి కృష్ణారావు చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేయాలని, తనను కొమ్ము కాస్తున్న అరకులోయ తాహాసిల్దార్ వేణుగోపాల్, ఇంచార్జ్ తహసీల్దార్ మత్యరాజు లపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మీడియా ముందు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి ఆరుకులోయ మండల జేఏసీ కో కన్వీనర్లు ఎల్ మహాదేవ్, రాజ్ కుమార్, బెంటుకరి నారాయణ, కె ఆనంద్, కిల్లో బుద్దు, కిల్లో మోహన్ లు పాల్గొన్నారు.



## తెలుసుకోవలసిన విషయాలు

1. భగవద్గీతను లిఖించినదెవరు? =**విఘ్నేశ్వరుడు.**
2. భగవద్గీత మహాభారతంలోని ఏ పర్వములోని భాగము? = **భీష్మ పర్వము.**
3. గీతాజయంతి ఏ మాసములో ఎప్పుడు వచ్చును? =**మార్గశిర మాసము.**
4. గీతాజయంతి ఏ ఋతువులో వచ్చును? =**హేమంత ఋతువు.**
5. ఋతువులలో తాను ఏ ఋతువునని శ్రీకృష్ణుడు చెప్పెను? = **వసంత ఋతువు.**
6. భగవద్గీత ఎవరు ఎవరికి బోధించెను? **శ్రీకృష్ణుడు అర్జునునికి.**
7. భగవద్గీత ఏ సంగ్రామ సమయంలో ఆవిర్భవించెను? =**కురుక్షేత్ర సంగ్రామము.**
8. భగవద్గీత బోధింపబడిన సమయంలో ఎవరెవరికి సంగ్రామము ప్రారంభమయ్యెను?=**కౌరవ పాండవులకు.**
9. పాండవులలో ఎవరికి శ్రీకృష్ణుడు రథసారధిగా వుండెను? =**అర్జునుడు.**
10. వేదములలో తాను ఏ వేదమని శ్రీకృష్ణుడు చెప్పెను? =**సామవేదము.**
11. మహాభారత సంగ్రామ ప్రారంభంలో శ్రీకృష్ణుడు పూరించిన శంఖం పేరేమిటి? =**పాంచజన్యము.**
12. భగవద్గీతలో ఎన్ని అధ్యాయములు గలవు? =**పద్దెనిమిది (18)**
13. "నా శరీర వృద్ధికి తల్లిపాలు ఎంతగా ఉపయోగపడినవో, నా బుద్ధి వికాసమునకు భగవద్గీత అంతకంటే ఎక్కువ ఉపయోగపడినది" అని చెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడెవరు? = **వినోబా భావే.**
14. "సంశయములు నన్నావరించినపడు, సంకటములు సంప్రాప్తమైనపుడు, నిరాశా నిస్పృహలు జనించినపుడు నేను భగవద్గీత తెరచి చూచెదను. అందు ఏదో ఒక శ్లోకము నన్నూరడించును." అని చెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడెవరు? = **మహాత్మా గాంధీ.**
15. భగవద్గీతకు ప్రథమ ప్రచారకుడెవరు? = **సంజయుడు.**
16. సేనానాయకులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? =**కుమారస్వామి.**
17. మహాభారత సంగ్రామ ప్రారంభంలో అర్జునుడు ఊదిన శంఖం పేరేమిటి? =**దేవదత్తము.**
18. భగవద్గీత యందు వ్యాసునిచే ఎన్ని ఛందస్సులు వాడబడినవి? = ఐదు. **(అనుష్టుప్, ఇంద్రవజ్ర, ఉపేంద్రవజ్ర, ఉపజాతి, విపరీతపూర్వ.)**
19. భగవద్గీతను సాక్షాత్తుగా (లైవ్) వినినవారెవరు? =**నలుగురు. అర్జునుడు, వ్యాసుడు, సంజయుడు, హనుమంతుడు.**
20. ఆయుధమును ధరించిన వారిలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **శ్రీరామచంద్రుడు.**
21. భగవద్గీత యందు శ్రీకృష్ణునికి వాడబడిన ఏవైనా మూడు నామధేయములు? =**అచ్యుత, అనంత, జనార్ధన.**
22. భగవద్గీత యందు అర్జునునికి వాడబడిన ఏవైనా మూడు నామధేయములు? =**ధనుంజయ, పార్థ, కిరీటి.**
23. శ్రీకృష్ణపరమాత్మ తన అవతార సమయంలో రెండు గానములు చేసెను. ఒకటి మురళీగానం. మరి రెండవది ఏమిటి? =**గీతా గానం.**
24. **"ది సాంగ్ ఆఫ్ సెలెస్టియల్"** అనే పేరుతో భగవద్గీతను ఆంగ్లభాషలో పద్యరూపమున వ్రాసిన ఆంగ్లకవి ఎవరు? =**ఎడ్విన్ ఆర్నాల్డ్.**
25. మహాభారత సంగ్రామ ప్రారంభంలో భీముడు ఊదిన శంఖం పేరేమిటి? =**పౌండ్రము.**
26. ఏకాదశ రుద్రులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? =**శంకరుడు.**
27. "నా తల్లి చాలా కాలం క్రిందటే మరణించెను. కానీ అప్పటినుండి భగవద్గీత యను తల్లి ఆ స్థానమును ఆక్రమించి, నా పక్కనే వుండి నన్ను కాపాడుచున్నది." అని చెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడెవరు? =**మహాత్మాగాంధీ.**
28. భగవద్గీత ఏ వేదములోనిది? =**పంచమ వేదం-మహాభారతం.**
29. భగవద్గీత యందు ఎన్నవ అధ్యాయంలో భగవంతుని విశ్వరూప సందర్శన ప్రత్యక్షముగా వర్ణింపబడినది? = **11వ అధ్యాయము**
30. ద్వాదశాదిత్యులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? =**విష్ణువు**
31. భగవద్గీత మొదటి అధ్యాయం పేరేమిటి? = **అర్జున విషాద యోగము.**
32. భగవద్గీత మొదటి అధ్యాయంలో చెప్పబడిన మహారథుడు అనగా ఎంతమంది యోధులతో ఒక్కడే యుద్ధము చేయగలడు? =**పదివేలమంది.**
33. మహాభారత సంగ్రామ ప్రారంభంలో ధర్మరాజు ఊదిన శంఖం పేరేమిటి? =**అనంతవిజయము.**
34. భగవద్గీత మొదటి శ్లోకం ఏ పదం (శబ్దము)తో ప్రారంభమవుతుంది? = **"ధర్మ" - శబ్దముతో గీత ప్రారంభమయినది.**
35. ధృతరాష్ట్రునికి మహాభారత యుద్ధంలో జరుగుతున్న ప్రతీ విషయమును గీత సంవాదముతో సహా ఎప్పటికపుడు ప్రత్యక్షంగా (లైవ్) వివరించినదెవరు? =**సంజయుడు.**
36. భగవద్గీత ప్రకారం మహాభారత సంగ్రామం మొదటిరోజున పాండవుల తరపున వ్యూహ రచన చేసినది ఎవరు? =**దృష్టద్యుమ్నుడు.**
37. ఆయుధములలో తాను ఏ ఆయుధమని శ్రీకృష్ణుడు చెప్పెను? = **వజ్రాయుధము.**
38. మహాభారత సంగ్రామం మొదటి రోజున పాండవుల యుద్ధవ్యూహము పేరేమిటి? =**వజ్ర వ్యూహం.**
39. గీతా సంవాదము జరిగిన మహాభారత సంగ్రామ మొదటి రోజున కౌరవుల సేనాపతి ఎవరు? =**భీష్ముడు.**
40. సర్పములలో తాను ఏ సర్పమని శ్రీకృష్ణుడు చెప్పెను? = **వాసుకి.**
41. అనేక తలలు గల నాగులలో తాను ఏ నాగునని శ్రీకృష్ణుడు చెప్పెను? = **అనంతుడు.**
42. మహాభారత సంగ్రామ ప్రారంభంలో నకులుడు ఊదిన శంఖం పేరేమిటి? =**సుఘోషము.**
43. అర్జునుని ధనస్సు పేరేమిటి? =**గాండీవము.**
44. జీవునకు ఈ శరీరమునందు ఎన్ని అవస్థలు కలుగునని శ్రీకృష్ణుడు చెప్పెను? =**నాలుగు. (బాల్యము, యౌవనము, వార్థక్యము, దేహాంతర ప్రాప్తి)**
45. నదులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **గంగానది.**
46. ఆత్మ యెట్టిది? =**నాశరహితమైనది.**
47. కొంత ఆచరించి మధ్యలో వదిలివేసిననూ నిష్ఫలము కాని కర్మను ఏమందురు? =**నిష్కామ కర్మ.**
48. మనుజునకు దేనియందు అధికారము కలదు? =**కర్మలు చేయుటయందు మాత్రమే. (ఫలమునాశించుట యందులేదు.)**
49. అర్జునుడు ఎవరి లక్షణములు-**భాష, నివాసము, నడవడిక తెలుపమని శ్రీకృష్ణుని అడిగెను? =స్థితప్రజ్ఞుడు (జీవన్ముక్తుని లక్షణములు.)**
50. వృక్షములలో తాను ఏ వృక్షమని శ్రీ కృష్ణుడు చెప్పెను? = **రావిచెట్టు.**
51. పంచభూతములచే నాశనము పొందనిది ఏది? =**ఆత్మ.**
52. మహాభారత సంగ్రామ ప్రారంభంలో సహదేవుడు ఊదిన శంఖం పేరేమిటి? =**మణిపుష్పకము.**
53. ప్రపంచమున పూర్ణానందమెచట లభించును? =**ఆత్మయందు.**
54. మహాభారత సంగ్రామంలో అర్జునుని రథము యొక్క జెండాపై గల వానరుడెవరు? =**హనుమంతుడు.**
55. పక్షులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **గరుత్మంతుడు.**
56. ఏ జంతువు వలె యోగి అయినవాడు తన ఇంద్రియములను వెనుకకు మరల్చును? =**తాబేలు.**
57. కర్మచేయుట మేలా, చేయకుండుట మేలా? =**చేయుటయే మేలు.**
58. బ్రహ్మదేవుడు ప్రజలను సృష్టించునపుడు వారితో సహా మఱి వేనిని సృష్టించిరి? =**యజ్ఞములు (సత్కార్యములు, దైవకార్యములు)**
59. వివేకవంతుడు కర్మలను ఎందుకు చేయవలెను? =**లోక క్షేమం కొరకు.**
60. ఆవులలో తాను ఏ ఆవునని శ్రీకృష్ణుడు చెప్పెను? = **కామధేనువు.**
61. స్వధర్మ, పరధర్మములలో ఏది శ్రేష్ఠమైనది? =**స్వధర్మము.**
62. పొగచేత అగ్నియు, మురికిచేత అద్దము, మావిచేత గర్భమందలి శిశువు కప్పబడి వున్నట్లు ఆత్మజ్ఞానము దేనిచే కప్పబడియుండును? =**కామము చేత.**
63. దేని ప్రేరణచే జీవుడు తాను వద్దనుకొన్ననూ పాపమును చేయుచున్నాడు? = **కామము యొక్క ప్రేరణచే.**
64. భగవంతుడెపుడు అవతరించును? = **ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధిపొందునపుడు.**
65. అసురులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **ప్రహ్లాదుడు.**
66. గంధర్వులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **చిత్రరథుడు.**
67. హృదయ శుద్ధి తద్వారా మోక్షము దేనివలన కలుగగలదు? =**జ్ఞానతపస్సు.**
68. జ్ఞానప్రాప్తి వలన కలుగు ఫలితమేమిటి? =**పరమశాంతి.**
69. ఆత్మధ్యానమును అభ్యసించుచున్న యోగి యొక్క మనస్సు దేనితో పోల్చవచ్చు? =**గాలిలేనిచోట గల దీపంతో.**
70. ఏ సాధనములచేత మనస్సు నిగ్రహింపబడగలదు? =**అభ్యాసము, వైరాగ్యము.**
71. భయంకరమైన మాయను దాటుట ఎట్లు? =**భగవంతుని శరణుపొందుట వలన.**
72. భగవంతుని సేవించువారిని ఎన్నిరకములుగా శ్రీకృష్ణుడు వర్గీకరించెను? =**నాలుగు రకాలు (ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని.)**
73. భగవత్స్వరూపమును ఎవరు తెలిసికొనలేరు? =**అజ్ఞానులు.**
74. విద్యలలోకెల్లా శ్రేష్ఠమైనది, అతిరహస్యమైనది ఏది? =**బ్రహ్మవిద్య.**
75. మహర్షులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **భృగు మహర్షి.**
76. బ్రహ్మవిద్యకు అర్హత యేమి? = **హృదయ శుద్ధి, అసూయాది దుర్గుణరాహిత్యము.**
77. ఆకాశమునందు వాయువు వలె, సమస్త ప్రాణికోటి ఎక్కడ స్థితిగలిగి యున్నది? =**పరమాత్మయందు.**
78. గొప్ప దుర్మార్గుడు సన్మార్గుడెట్లు కాగలడు? =**పరమాత్మయందు అనన్యభక్తిచే.**
79. ఎప్పటికీ దుర్గతి పొందనది ఎవరు? =**భగవంతుని భక్తుడు.**
80. సమస్త ప్రాణికోటి యొక్క హృదయాంతరాళములందు నివసించు ప్రత్యగాత్మ ఎవరు? =**సాక్షాత్తు పరమాత్మయే.**
81. ఇంద్రియములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? =**మనస్సు.**
82. పర్వతములలో తాను ఏ పర్వతమని శ్రీకృష్ణుడు చెప్పెను? =**మేరువు.**
83. పురోహితులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? =**బృహస్పతి.**
84. వాక్కులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **ఓం కారము.**
85. యజ్ఞములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు నుడివెను? = **జప యజ్ఞము.**
86. ఏనుగులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **ఐరావతము.**
87. గుఱ్ఱములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **ఉచ్చైశ్రవసము.**
88. శ్రీకృష్ణ భగవానునిచే ఆహారము ఎన్ని రకములుగా పేర్కొనబడెను?=**మూడు (సాత్విక, రాజస, తామసాహారము)**
89. దేవఋషులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **నారదుడు.**
90. సిద్ధులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **కపిల మునీంద్రుడు.**
91. భగవద్గీత చివరి అధ్యాయము పేరేమిటి? = **మోక్షసన్యాస యోగము.**
92. లెక్కపెట్టువారిలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **కాలము.**
93. జలచరాలలో తానెవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **మొసలి.**
94. ఆత్మను దేహమునందు ఉంచుటకు కారణమైన మూడు గుణములేవి? = **సత్త్వ, రజ, తమో గుణములు.**
95. వేగముగా సంచరిస్తూ పవిత్రమొనర్చు వారిలో తానెవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **వాయువు.**
96. భక్తియోగమైన పన్నెండవ అధ్యాయంలో భక్తుని లక్షణములు మొత్తము ఎన్ని చెప్పబడెను? = **35.**
97. విద్యల్లో తాను ఏ విద్యనని శ్రీకృష్ణుడు చెప్పెను? = **ఆధ్యాత్మ విద్య.**
98. రాగద్వేష రహితముగా, తత్త్వ నిశ్చయము కొరకు వాదించువారిలో తానెవరని శ్రీకృష్ణుడు చెప్పెను? = **వాదము.**
99. అక్షరములలో తాను ఏ అక్షరమని శ్రీకృష్ణుడు చెప్పెను? = **"అ"-కారము.**
100. భగవంతుని విశ్వరూప సందర్శనమును ఎవరు మాత్రమే చూసెను? = **అర్జునుడు. (వ్యాసుడు, వ్యాసుని వరం వలన సంజయుడు, రథ ధ్వజంపై అదృశ్యరూపంలో వున్న హనుమంతుడు కూడా)**
101. మాసములలో తాను ఏ మాసమునని శ్రీకృష్ణుడు చెప్పెను? = **మార్గశిరము.**
102. క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగమైన 13వ అధ్యాయములో జ్ఞానగుణములు మొత్తము ఎన్ని చెప్పబడెను? = **20 (ఇరువది).**
103. శ్రీకృష్ణ భగవానునిచే దైవగుణములు ఎన్ని పేర్కొనబడెను? = **26 (ఇరువదియారు).**
104. శ్రీకృష్ణ భగవానునిచే అసుర గుణములు ఎన్ని పేర్కొనబడెను? = **6 (ఆరు).**
105. తపస్సులెన్ని రకములు? = **మూడు (శారీరక, వాచిక, మానసిక)**
106. పరబ్రహ్మమునకు ఎన్నిపేర్లు కలవు? = **మూడు (ఓమ్, తత్, సత్).**
107. మోక్షమును పొందుటకు కర్మలను వదలవలెనా? = **లేదు. కర్మలు చేయునపుడు భగవంతుని యందు మనస్సు లగ్నమై వుండవలెను.**

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి నాయకులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జన సంఘ్ నేత, నిస్వార్ధ నాయకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదేశం మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా బీజేపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ్ స్థావకుల్లో ఒకరన్నారు. కొందరు మరణించే వరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు అని అటువంటి గొప్ప వ్యక్తి అంత్యోదయ సిద్ధాంతం ద్వారా పేదల సంక్షేమానికి, గ్రామీణ అభివృద్ధికి మరియు సమానత్వానికి చొరవ చూపిన మహనీయుడని కొనియాడారు.ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ చదువుతున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడి, అప్పటినుండి ఆయన జీవిత విధానం,గమ్యం మారిపోయిందని, సంఘ్‌లో పనిచేస్తూనే,సంఘ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారని అదేవిదంగా సంఘ్ లో ఉన్నతమైన పదవిని స్వీకరించి ఎంతో నిరంబడరంగా సాధారణ వ్యక్తి వలె దేశ పర్యటనలో భాగంగా రైలులో సాధా రణ భోగిలో సామాన్యులతో ప్రయాణం చేసేవారు అని అఖిలభారత జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి వన్నె తెచ్చారు అని ఎంతో బాధ్యతా యుతంగా సేవలు చేశారని పేర్కొ న్నారు. జనసంఘ్ ద్వారా పార్టీ కార్య కలాపాలను నిర్వహించి, ప్రజాప్రతి నిధిగా నిస్వార్ధ సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా దీనదయాళ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్య క్షులు గేదల స్వరూప్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు అసెంబ్లీ కన్వీ నర్ బొడ్డేడ నాగేశ్వరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్రీ రామకృష్ణ మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, గొంతిన సాయి రామ్, జ్యోతిష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త పన్ను రద్దు చేసిన మంచి ప్రభుత్వం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి ప్రభుత్వం లో ప్రజలను పట్టి పీడించి బలవంతంగా వసూలు చేసిన చెత్త పన్నును ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేశారని దసరా కానుకగా మహిళలకు శుభవార్త చెప్పారని 84 వ వార్డులో పాత 13వ వార్డులో సాంబమూర్తి కోవెల వద్ద జరిగిన మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు ఉద్దేశించి మాజీ శాసనమండలి సభ్యులు పాల్గొని ప్రసంగించారు. సూపర్ సిక్స్ పథకంలో ఇప్పటికే పెన్షన్ పథకాన్ని 3000 నుండి నాలుగు వేలకు పెంచి ఇంటి వద్దని ఇస్తున్నారని, నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అందులో భాగంగా మెగా డీఎస్సీ 16,816 ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని డిసెంబర్లో పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి పంపిణీ చేస్తారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూములను జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకోవడానికి ప్రయత్నాలు కోటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తామని చెప్పిన ప్రకారం రద్దు చేసి రైతులకు న్యాయవాదులకు బాసటగా నిలిచారని, సూపర్ సిక్స్ పథకంలో వంద రోజుల్లో నాలుగు పథకాలు అమలు చేసినప్పటికీ, పులివెందుల శాసనసభ్యుడు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు అమలు కావటం లేదని తిరుమలలో లడ్డు ప్రసాదం పై జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పాపాలు శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి బయట ప్రపంచానికి బట్టబయలు చేశారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కాండ్రేగుల సత్యనారాయణ బొడ్డేడ మురళి వానపల్లి త్రినాధరావు అయిత అప్పలనారాయణ పండూరి సత్య నారాయణ సచివాలయ సిబ్బంది బి.శిరీష బి.కృష్ణారావు టి. సంతోష్ వి.నాగేశ్వరరావు ఎస్ మోహన్ రావు సిహెచ్. సురేష్ ఏ.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు నర్సు ఈనెల 5 నుంచి నిరసన తెలియజేస్తున్నారు. వన్ టౌన్ బురుజు పేట విక్టోరియా ఆస్పత్రి వద్ద నర్సుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో 20 వ రోజు నిరసన ప్రదర్శన జరిగింది. ఇక్కడ కాంట్రాక్ట్ నర్సులు బుధవారం కూడా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సుల స్ట్రగుల్ కమిటీ స్టేట్ కార్య నిర్వాహక సభ్యురాలు కే.సూర్య కళ, తదితరులు, నాయకులు మాట్లాడుతూ, గత 13 సంవత్సరాల నుండి ఇప్పటివరకు రెగ్యులర్ నోటిఫికేషన్ లేకుండ కాంట్రాక్టు ఉద్యోగులుగా మిగిలిపోతున్నం. ఇప్పటి వరకు విధులకు ఆటంకం కలిగించకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కార్యదక్షత పై తమకు నమ్మకం ఉందని ఖచ్చితంగా కాంట్రాక్టు నర్స్ లను స్టాఫ్ నర్సులుగా రెగ్యులర్ చేస్తారని భావిస్తున్నామన్నారు. రెగ్యులర్ చేయాలి, రెగ్యులర్ అయ్యేంతవరకు 100% గ్రాస్ సాలరీ ఇవ్వాలి, రూ.50,లక్షల ఎక్సగ్రేషియా అమలు చేయాలి.ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతేరాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. విక్టోరియా ఆస్పత్రితో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11,500 మంది నర్సులు ఎన్ ఏం హెచ్ , డిఎం ఈ, వైద్య విధాన పరిషత్ లో మేల్,ఫీమేల్ కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు, పీజీ చేసినవారు, పీహెచ్డీ చేసినవారు. కోవిడ్ కు ముందు నుంచి కూడా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు హెడ్ నర్సు జీ. శాంతమ్మ ,ఎస్.మురళీధర్, బీ అన్నవాని, టి.రవి, పీ.మాలతి, కే.పద్మశ్రీ, రేణుక, భారతి, పోరాట కమిటీ మెంబర్స్, హెడ్ సిస్టర్స్ , రెగ్యులర్ స్టాఫ్ నర్సులు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు బాధ్యులను బోను ఎక్కించాల్సిందే



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పందివోలు సుధాకర్ రెడ్డి తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం పై నోటికి వచ్చినట్లు వాగుతున్నారని, గతంలో కూడా జగన్ ప్రభుత్వంలో రాజ్యాంగబద్ధమైన అడ్వకేట్ అసిస్టెంట్ జనరల్ పదవిలో ఉండి కూడా అబద్ధాలు ప్రచారం చేశారని, నువ్వు తినే అన్న%శి%లో పంది కొవ్వు వేసుకుని తింటున్నావా, నెయ్యి వేసుకుని తింటున్నావా అని అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు పందివోలుపై విరుచుకుపడ్డారు. సుధాకర్ రెడ్డి కి నెయ్యికి బంగారానికి తేడా తెలియని వ్యక్తికి లాయర్ గా చేసే అర్హత లేదని బార్ అసోసియేషన్ పట్టాని రద్దు చేయాలని వెంకటరావు డిమాండ్ చేశారు. జగన్ హయాంలో తిరుమలలో సాగిన అరాచకాలు అన్ని ఇన్ని కావని, కొనుగోలు టెండర్ లో నిబంధనలను ఇష్టారాజ్యంగా మార్పులు చేసి అవసరమైన పనులతో శ్రీనివాసుడికి సొమ్ములకు ఎసరా పెట్టడం, తిరుమలలో చోటుచేసుకున్న అక్రమాలకు అంతేలేదని, అవన్నీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగ పరిశీలనలో బట్టబయలై నట్లుగా పత్రికల్లో తేటతెల్లమైందని, కల్తీ నెయ్యితో పాటు ఇతర అక్రమాలు అధికార దుర్వినియోగంపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) నియమించి ప్రకటించారని, సిట్ సత్వరం రంగంలోకి దిగాలని, జగన్ పాలనా కాలంలో కోనేటి రాయుడు కు జరిగిన అకృత్యాలు అన్నిటిపై లోతుగా దర్యాప్తు చేయాలని, అక్రమాలు అపచారాలకు బాధ్యతలను గుర్తించి, కఠినమైన సెక్షన్లతో కేసులు పెట్టి భవిష్యత్తులో ఇటువంటివి చేయకుండా శిక్షించాలని ప్రపంచ యావత్ భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారని వెంకటరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ నోటికి వచ్చినట్లు అబద్ధాలు ఆడటం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య వైసిపి అధికారంలోకి వచ్చాక టీటీడీలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చామని స్వామి వారి ప్రసాదాలు లడ్డు అన్నప్రసాదాల్లో నాణ్యతను పెంచేందుకు అక్కడ ల్యాబ్ ను ఏర్పాటు చేశామని పచ్చి అబద్ధం చెప్పారని, జగన్ రెడ్డి విలేకరుల సమావేశంలో సెలవిచ్చారని సత్యనారాయణ జగన్ రెడ్డిని ఎద్దేవా చేశారు. 2023 జూన్ జూలై నెలలో కేంద్ర హోంశాఖ నిపుణులు బృందం తిరుమలలో అధ్యాయనం చేసి ఓ నివేదికను ఇచ్చారని దాన్ని పరిశీలిస్తే జగన్ పచ్చి బూటకాలు రాయుడని తేలిపోతుందని, వెంగమాంబ అన్నదాన సత్రంలో వడ్డిస్తున్న ఆహారంలో రుచి,శుభ్రత, నాణ్యత లేవని నిబంధనలను గాలికి వదిలేసారని నిపుణుల బృందం గుర్తించిందని స్వామివారు జల ప్రసాదం పరిస్థితి అలాగే ఉందని రిపోర్టులు ఇచ్చారని సత్యనారాయణ తెలిపారు.తిరుమలను అపవిత్రం చేసిన బాధ్యులను కోర్టుకెక్కించవలసిందేనని, కఠినంగా శిక్షలు పడేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెంకటరావు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధికార ప్రతినిధి సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్టణంలో మరో హైడ్రా షురూ!

## పశువుల దొంగలు పట్టణ సమస్య తీర్చేశారు







మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): కృష్ణా జిల్లా కేంద్ర నగరం మచిలీపట్టణం లోని మూడుస్తంబాల సెంటర్ సమీపంలో 42 డివిజన్ లో మంగళవారం 180 ఇళ్లను హైడ్రా ని తలపించే రీతిలో రెవిన్యూ, భారీ పోలీస్ భద్రతల మధ్య మున్సిపల్ కమీషనర్ బాపిరాజు నేత్రుత్వంలో కూల్చివేయటంతో అక్రమణ దారుల గుండెల్లో దడ మొదలయింది.

ఇప్పటికే నగరములో అనేక విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు ఆక్రమించుకుని అడ్డగోలు నిర్మాణములు చేసి స్వంతస్థల్లా కులుకుతున్న వారి గుండెల్లో హైడ్రా ప్రకంపనల్లా కుదిపేస్తున్నాయి.

ఇప్పటివరకు నగరపాలక సంస్థకు కమిషనర్ గా ఐ ఏ ఎస్ అధికారి ఉంటే తప్ప ఇలాంటివి నిర్మూలన చెయ్యగలుగుతారు అనే అభిప్రాయానికి బ్రేక్ వేస్తు ప్రస్తుత కమిషనర్ బాపిరాజు జూలు విదిలించారు అందుకు మంత్రి కొల్లు రవీంద్ర గ్రీన్ సిగ్నల్ కూడా తోడైనట్లుందని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంకా నగరంలో ఎక్కడ ప్రభుత్వ స్థలాలు, పార్కులు, చెరువులు, ఆఖరికి ఆనాటి రోజుల్లో అగ్నిప్రమాదాలు జరిగితే అగ్నిమాపక శకటాలకు నిరందించేందుకు నగరం లోపల, బయట కూడా ఒక్కోక్కటి షుమారు ఎకరం విస్తీర్ణం ఉండేలా 20 కి పైగా చెరువులు ఉండేవని పెద్దలు చెబుతారు. ఇప్పుడు అవి ఏమయ్యాయో జాడ తీయాలి. పశువులను అదుపులో పెట్టుకోలేని పెంపకందార్ల పశువులను బందించి బందెల దొడ్లో పెట్టేవారు. అవికూడా నలుమూలలా 12 భారీ చావడిలు స్థలము ఉండేవి అని చెపుతారు.ఇప్పుడు వాటి సంగతి ఉన్నట్లో లేనట్లో తెలియాలసివుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రధాన రోడ్లు విస్తీర్ణం పేరుతో అనేక వ్యాపార సంస్థలు కూల్చేసి విస్తరిస్తే ఆరోడ్లపై చిరు వ్యాపారులు సగం వరకు ఆక్రమించి మరింత ఇరుకుగా మార్చేశారు. పైగా కొందరు భావనాలు నిర్మించి వాటికీ మెట్లు ఫుట్ పాత్ ల మీదే కట్టినా పట్టించుకోలేని వారున్నారు.

ఎక్కడ కాళీ ఉంటే అక్కడ ఆక్రమించుకుని వ్యాపారాలు పెట్టటంతో చిన్న వర్షం పడినా హైదరాబాద్ లో రోడ్లు మునిగిన రోడ్లులానే మచిలీపట్టణంలో వుండి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఆందోళన చెందుతున్నారు.

కనుక యువకులు పట్టణాభివృద్ధిని కాంక్షించే అభినవ రేవంత్ గా పిలుచుకుంటున్న మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించిన వాటిని, పార్కులు, చెరువులు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు హైడ్రా తరహాలో కూల్చి వేసి, అగ్నిప్రమాద నూతులు, బందెల దొడ్లు ఏమయ్యాయో ఆరాతీసి మచిలీపట్టణం ని సుందరంగా తీర్చి దిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

ఇలా ఉండగా పాతికేళ్ళనుండి మున్సిపల్ అధికారులు, పోలీస్ కూడా పశువులను రోడ్లమీదకు వదలొద్దని పదే పదే ప్రకటనలిచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఫలితంగా అనేకమంది వాహనదారులు చీకట్లో వాటికి వాహనాలు ఢీకొట్టి గాయాలే కాదు ప్రాణాలు కోల్పోయాయి. అయినా వాటిని ఏమాత్రం అదుపులో పెట్టలేదు.

**కాగల కార్యం గంధర్వులు....**

అయితే ఇంతటి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న పశు పెంపకందార్లకు కొత్త భయం వచ్చిపడింది.పశువులను పాలు పిండుకుని ఊరిమీదకు వదిలేసిన వాటిని రాత్రివేళ ల్లో ఇతర ప్రాంతాలనుండి కొందరు మినీ ట్రక్ లు తెచ్చి ఊరు సర్దు మణిగాక 80 వెలనుండి లక్ష వరకు విలువ చేసే గేదలను ట్రక్ మీదకు ఎక్కించి దొంగిలిస్తున్నారని, తనవి మూడు గేదలు పోయినట్లు ఎంత వెదకిన దొరకలేదని ఒక పెంపకందారు ఆర్ ఎన్ ఐ ప్రతినిధికి తెలిపారు. ఇలాంటి సంఘటనలు చాలా జరగటంతో తమపశువులను భద్రం చేసుకోవటంతో బజారులో ఆవులు మినహ,గేదెలు తగ్గిపోయాయి. మున్సిపల్, పోలీస్ శాఖ కూడా కొంత వుపశమనం కల్గిందంటున్నారు.

ఇదెకాబోలు "కాగల కార్యం గంధర్వులు తీర్చారంటే"

# వణికిస్తున్న నిఫా వైరస్, మంకీ పాక్స్.!




కేరళలో అటు నిఫా.. ఇటు మంకీపాక్స్ అలజడి రేపుతోంది. సెప్టెంబర్ 9న నిఫా వైరస్ కారణంగా 24 ఏళ్ల యువకుడు మరణించిన నేపథ్యంలో కేరళలోని మలప్పురంలో కంటైన్‌మెంట్ జోన్‌లు ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా నిఫా వైరస్ నిర్ధారణ కావడం తో ఓ వ్యక్తిని అతనితో ఉన్న 250 మందిని ఐసొలేషన్ లో ఉంచారు. మంకీపాక్స్, నిఫా ఇన్‌ఫెక్షన్‌లను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం కేరళకు వచ్చిన ఓ రోగి మంకీపాక్స్ లక్షణాలతో తొలుత ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. తర్వాత మంకీపాక్స్ వ్యాధికి మంజేరి మెడికల్ కాలేజీకి తరలించారు. నమూనాలను సేకరించి పరీక్ష కోసం కోజికోడ్ మెడికల్ కాలేజీకి పంపారు. ఫలితాలు రావాల్సి ఉంది.

ఈ క్రమంలో తమిళనాడు - కేరళ సరిహద్దు జిల్లాలో అలెర్ట్ ప్రకటించారు. కేరళ నుంచి కన్యాకుమారి ద్వారా తమిళనాడు కి వస్తున్న వాహనాలపై నిఘా పెంచారు అధికారులు పూర్తి వైద్య పరీక్షల అనంతరం తమిళనాడు లోకి అనుమతిస్తున్నారు. వైరస్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తమిళనాడు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. నాగర్‌కోయిల్ లో ప్రత్యేక మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేసింది. భారత్‌లో తొలి మంకీపాక్స్ కేస్ ఢిల్లీలో నమోదైంది. ఢిల్లీలో ఇటీవల ఒకరికి మంకీ పాక్స్ లక్షణాలను గుర్తించారు. హర్యానాలోని హిసార్‌కు చెందిన 26 ఏళ్ల వ్యక్తికి టెస్టుల్లో వెస్ట్ ఆఫ్రికన్ మంకీపాక్స్ వైరస్ ఉనికిని గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. మంకీపాక్స్ సోకిన వ్యక్తి ఢిల్లీలోని ఐసోలేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

# నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పక్క రహదారులు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లోనూ పక్కా రహదారుల నిర్మాణాలు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలియజేశారు. బుధవారం పార్వతీపురం మండలం నర్సిపురం, కారాడవలస గ్రామాల్లో 60 లక్షల ఉపాధి నిధులతో సిసి రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజిపేట, సీతానగరం పార్వతీపురం మండలాల్లో అవసరమైన చోట్ల సిసి రోడ్ల నిర్మాణాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే దశలవారీగా అన్ని గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో వాగ్దానాలు ప్రకారం ప్రభుత్వం అన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. 17 కోట్ల ఉపాధి నిధులతో స్మశానాల అభివృద్ధి రహదారుల నిర్మాణంతో పాటు మురుగు కాలువల నిర్మాణాలకు అన్ని గ్రామాల నుంచి తనకు ప్రతిపాదనలు అందినట్లు ఆయన తెలిపారు. వీధి దీపాల నిర్వహణతో పాటు, గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని దీనివలన రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పూర్తిస్థాయిలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బోను చంద్రమౌళి చంటి, గొరజాన చంద్రమౌళి, సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, మాజీ ఎంపీపీ గౌరీ వెంకటరమణ, ఎంపీటీసీ ఏగిరెడ్డి తవిటి నాయుడు, స్థానిక నాయకులు పెద్దిరెడ్డి సత్యనారాయణ శ్రావణి జనసేన నాయకురాలు ఆగూరుమని తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న తిరునామాలు వెలిగించండి : గంట్ల



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** సింహగిరిపై తక్షణమే తిరునామాలు వెలిగించే విధంగా అవసరమైన మేరకు చర్యలు చేపట్టాలని సింహాచలం దేవస్థానం ఇ.ఓ. వి. త్రినాథరావును అప్పన్న దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కోరారు. నూతన ఇ.ఓ.గా బాధ్యతలు చేపట్టిన త్రినాథరావును బుధవారం ఆనందనిలయంలో గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు అభివృద్ధిపనులకు సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. జి.ఆర్.టి. జ్యూయలర్స్ సహకారంతో సింహగిరిపై తిరునామాలు పనులు జరుగుతున్నాయని అయితే వీలైనంత త్వరగా అవి ప్రారంభం జరిగే విధంగా చూడాలని కోరారు. అలాగే గతములో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశాల్లో తాము అనేక అభివృద్ధిపనులకు సంబంధించి ప్రతిపాదించామని వాటిని సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని ఈఓ ను కోరారు. వరాహ పుష్కరిణి వద్ద మూడు పుష్కర్ ఘాట్లు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని ఇ.ఓ.కు విజ్ఞప్తి చేశారు. బంగారమ్మ ఆలయం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అయితే అప్పన్న సోదరి పైడితల్లమ్మ వారి ఆలయం అభివృద్ధి పనులు కూడా వీలైనంత త్వరగా చేపట్టాలని కోరారు. శ్రీనివాసనగర్ వద్ద నూతన కళ్యాణమండపాలు పనులు పూర్తికావస్తున్నాయని త్వరితగతిన భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అయితే ఆయా అభివృద్ధిపనులకు సంబంధించి ఇ.ఓ. త్రినాథరావు సానుకూలంగా స్పందించినట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. ఈ నెలాఖరులోగా తిరునామాలు పనులు పూర్తికావస్తాయన్నారు. మిగిలిన పనులకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి దశల వారీగా పూర్తి చేస్తామని .చెప్పినట్లు శ్రీను బాబు చెప్పారు.తొలుత ఇ.ఓను గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు.

# కూటమి హామీలు అమలుపర్చాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కుటమి హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ విశాఖలోమహా ధర్నా ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులు గడిచిన నేపథ్యంలో తమ ప్రభుత్వం

సాధించిన విజయాలతో కూడిన కరపత్రాన్ని టిడిపి ప్రభుత్వం విడుదల చేసిన విషయం విదితమే.తమ భాధ్యతలని కూడా ప్రభుత్వ విజయాలుగా చూపిస్తూ ఈ కూటమి ప్రభుత్వం తమ వాగ్దానాలను

గాలికొదిలేసి ప్రజలను ఏమారుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి తరపున టిడిపి ప్రభుత్వానికి తమ కర్తవ్యాన్నిగుర్తుచేసేవిధంగా, టిడిపి

ప్రభుత్వం అమలుచేస్తానని చెప్పిన "సూపర్ సిక్స్" అమలుచేయమని డిమాండ్ చేస్తూ "థాలీ బజావో " కార్యక్రమం జీ వీ ఎం సి ఆఫీసు ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం నిరసన కార్యక్రమము చేయడం జరిగింది .ఈ నేపథ్యంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో ప్లేటు, స్పూన్లు చేతబట్టి పెద్దశబ్దంతో నిద్రలో వున్న ప్రభుత్వాన్ని నిద్రలేపేలా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఏపీసీసీ రాష్ట్ర నాయకులు కన్టెస్టెడ్ ఎంఎల్ఏ అభ్యర్థులు, పెద్దలు, విశాఖ జిల్లా అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిసిసి నాయకులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టి యుసి నాయకులు మరియు అన్ని వా ర్డుల ప్రెసిడెంట్లు, కార్యకర్తలు, శ్రేయో భిలాషులు అభిమానులు అందరూ విచ్చేసి ఈ యొక్క కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అనకాపల్లి డైట్ కళాశాలలో ఘనంగా ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి . కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామింగ్ ఆఫీసర్ కే మోహన్ రావు పాల్గొన్నారు. మొదటిగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కె. మోహన్ రావు ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ దినోత్సవం రోజు తప్పక స్మరించుకోవాలిసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవను గూర్చి మాట్లాడుతూ, మీరు సమాజ సేవలో చూపిస్తున్న అంకితభావం అత్యంత ప్రశంశనీయం అని పేర్కొన్నారు.

. కళాశాల ప్రిన్సిపల్ డా వైకుంఠరావు మాట్లాడుతూ సేవల ద్వారా ఎన్ ఎస్ ఎస్ సమాజంలో , కళాశాలలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందన్నారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల భాగస్వామ్యం కేవలం వ్యక్తిగత ప్రగతికి మాత్రమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం గొప్ప దిశగా సాగుతుంది అని శుభాకాంక్షలు తెలిపారు.తరువాత కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రసంగిస్తూ " దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలన్న భావనతో ఎన్ ఎస్ ఎస ప్రారంభమైందని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు చేస్తున్న సేవలు మన సమాజంలో, మన మార్పు తీసుకువస్తాయని నమ్మకంగా చెప్పగలరని తెలిపారు. మీ సేవా ఉత్సాహం, శ్రమ మరియు సమాజం, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు కళాశాల చూపుతున్న బాధ్యత మన భవిష్యత్తుకు పునాది వంటివని పేర్కొన్నారు. మన సమాజంలో ప్రతి వ్యక్తి కొందరు స్ఫూర్తిదాయక వ్యక్తులను చూడాలనుకుంటారని, మీలాంటి ఎన్ ఎస్ వాలంటిర్లు అటువంటి వ్యక్తులు కావాలని ప్రకటించారు .మీరు అందించగలిగిన సేవలు నిరంతరం ప్రజలను ప్రేరేపించేలా ఉండాలని, భవిష్యత్తులో కూడా ఈ సేవా యజ్ఞం కొనసాగాలని, ఇటువంటి సేవలను అందిస్తున్న విద్యార్థి విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ సర్టిఫికెట్లను బహూకరించారు.

# సీతానగరం, తగరంపూడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో సీతానగరం, తగరంపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు అనకాపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు రైతు శిక్షణ కేంద్రం ఏ డి ఏ శ్రీధర్ , మురళి పాల్గొని ఎరువులు యొక్క రాయితీ వివరాలు పంటలలో తీసుకో వలసిన జాగ్రత్తలను గురించి తెలిపారు. సీతానగరంలోని వరి పొలాలని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శనలో నిన్న రాత్రి కురిసిన 90 మిల్లీమీటర్ల వర్షపాతం వల్ల ముఖ్యంగా వరి పంటకు చాలా ఉపయోగమైనది గ్రామంలోని వరి పొలాలు అన్నీ కూడా ఊడ్చి 45 రోజులు దాటిన పెదప ఇంకొక 15 రోజుల్లో చిరు పొట్ట దశకు చేరుతుంది కాబట్టి ప్రతి రైతు విధిగా ఎకరా వరి కి యూరియా 25 కేజీలు మరియు పొటాష్ 20 కేజీలు వెయ్యాలని సూచించడం జరిగింది ఇదే విధంగా తగరంపూడి గ్రామంలో కూడా రైతులకు మండల వ్యవసాయాధికారి పి రంగాచారి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త రమణమూర్తి వివరిస్తూ ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఆర్ జి ఎల్ 25 37 రకాన్ని ఎక్కువగా వేయడం జరుగుతుంది కానీ దీని బదులు వరి రకం ఎం టి యు 12 24 మరియు ఎంటియు 13 18 రకాలను వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామారావు మార్కెటింగ్ శాఖ నుండి రాజేష్ మరియు రెండు గ్రామముల సర్పంచులు సుంకర చంటి , యాదగిరి అప్పారావు రైతు నాయకులు ప్రకాష్ , సేంద్రీయ వ్యవసాయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏ.ఐ.ఎస్.ఎఫ్) 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విజయనగరంలో నవంబర్ 27 నుండి 30 వ తారీకు వరకు జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు సంబంధించి కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి. జాన్సన్ బాబు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వి. జాన్సన్ బాబు మాట్లాడుతూ నాలుగు రోజులు పాటు జరిగే ఈ మహాసభలలో మొదటిరోజు పదివేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభ నిర్వహించి మూడు రోజులపాటు ఏఐఎస్ఎఫ్ డెలిగేట్స్ తో చర్చలు జరిపి రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని 32 మంది ప్రాణాలు త్యాగం చేసి ఏర్పాటుచేసిన విశాఖ ఉక్కుని ప్రైవేటీకరణ చేయడం దారుణం అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల సంఖ్యలో ఉపాధి పొందుతున్నారని ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను తాకట్టు పెట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగే విధంగా ఈ మహాసభలలో తీర్మానం చేసి ఉద్యమాలకు కార్యచరణ రూపొందిస్తామన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయీకరణ , ప్రైవేటీకరణ చేసే విధంగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే నూతన విద్యా విధానం తీసుకొచ్చి విద్యార్థులు పూర్తిగా చదువుకు దూరం అయ్యే విధంగా చేస్తుందని విమర్శించారు. బాల్యం నుండే విద్యార్థుల మెదడులలో మూఢ నమ్మకాలు, మతోన్మాదం ఎక్కించే విధంగా వారి విధానాలు ఉన్నాయని దానికి నిదర్శనమే డార్విన్ సిద్ధాంతం పాఠ్యాంశ పుస్తకాల నుండి తొలగించి మహాత్మా గాంధీజీ ని చంపిన గాడ్సే లాంటి వ్యక్తుల జీవిత చరిత్ర పాఠ్యాంశ పుస్తకాలలో నింపుతున్నారని దుయ్యపడ్డారు. అలాగే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో సమస్యలతో విద్యాలయాలు ఆహ్వానం పలుకుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ సంక్షేమ హాస్టలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం 17 వైద్య కళాశాలలను నిర్మించిందని కానీ ఎన్డీఏ ప్రభుత్వం వాటిని మెరుగుపరిచే విధంగా కాకుండా ఎస్. ఎం .సి రాయలసీమ మెడికల్ కళాశాలలో 50 సీట్లకు అనుమతించిన వాటిని సద్వినియోగం చేసుకోకుండా మేము మెడికల్ కళాశాల ప్రభుత్వంలో నడపలేము మాకు ఆ సీట్లు అవసరం లేదు అని తిరిగి ఒక లెటర్ రాయడాన్ని ఏఐఎస్ఎఫ్ ఖండిస్తుందన్నారు. పేద వైద్య విద్యార్థుల భవిష్యత్ నాశనం చేయొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని ఈ 49 వ మహాసభలలో ఈ విషయాలన్నీ చర్చించి రాబోయే రోజుల్లో కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహా సభలకు విద్యార్థులు మేధావులు కవులు రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభల విజయవంతం అయ్యేలా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు: ఎన్ శ్రీను, యు నాగరాజు, నాయకులు లవ కుమార్, గణేష్, మధు, గ్రేస్ ప్రకాష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రహమాన్ రాజీనామా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి వుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. రహమాన్ రాజీనామా చేశారు. బుధవారం డాబాగార్డెన్స్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమానికి పెద్దపేట వేస్తానని చెప్పడంతో స్థానిక ముస్లిం నేతల కోరికతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. మైనారిటీ శాఖ మంత్రి ఫరూఖ్ వచ్చే నెలలో విశాఖపట్నం వస్తున్న నేపథ్యంలో ఆయనతో మాట్లాడాక ఇందుకు సంబందించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా స్థానిక ముస్లింల పెద్దల అభిప్రాయం తీసుకొని ఏ పార్టీలో చేరాలి అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రయోజనాలను ఏమాత్రం పరిరక్షించలేకపోయిందని వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడంలో విఫలమైందని అన్నారు. ముస్లింల సమస్యలను పలుసార్లు వైసీపీ ముఖ్య నేతలకు నివేదించినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు చెల్లింపులల, నూర్ భాషా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, ముస్లింల ఆస్తులను పరిరక్షిస్తానని హామీ ఇవ్వడంతో తాను వైసీపీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు, విశాఖపట్నం వీఐపి రోడ్డులో రాకపోకలకు ఆంక్షలు బీచ్ రోడ్డులో వ్యూ పాయింట్ పేరు మార్పు వంటివి వద్దని తాను చెప్పినా వారెవరు పట్టించుకోలేదని తెలిపారు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భావించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి త్వరలో కూటమిలోని ఏ పార్టీలో చేరాలి అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఈ సమావేశంలో ముస్లిం నేతలు రహంతుల్లా బేగ్,ఎస్కె అహ్మద్ ఆలీ, ఎస్. కె.మునీర్ బాబా, మునీర్,ఎస్ జె బుఖారి తదితరులు పాల్గొన్నారు.

# 12వవార్డు, 32వ సచివాలయంలో జోరుగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు, 12,వ వార్డు, 32వ సచివాలయం పరిధిలో, సింహగిరి కాలనీ, వినాయక నగర్, పెదగదిలి శివాలయం వీధి, ఎస్సి, కాలనీ, ప్రాంతాలలో, ఇంటింటికి, వెళ్లి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న, సంక్షేమ పథకాలు, పెన్షన్, వృద్ధులకు, 4000, దివ్యాంగులకు, 6000, పూర్తి బెడ్ రెస్ట్ వారికి 15000,అన్నకేంటీన్లు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు,మెగా డిఎస్సి, దీపావళి కానుక గా, ఉచితంగా 3, గ్యాస్ సిలెండర్ల పథకం, దేవస్థానం భూ సమస్య పరిస్కారం, అలాగే వారు చెప్పిన సమస్యలను సచివాలయం సిబ్బంది నమోదు చేసికొని త్వరలోనే పరిస్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పోలరావు, యూనిట్ ఇంచార్జి, అనుపల్లి ఈశ్వరరావు, దువ్వి సంతోష్, దువ్వి తాతరావు, అనుపల్లి శంకర్, వెంకట్నాయుడు, గణపతి, కాంతారావు, రామకృష్ణ, రాజు, దేముళ్ళు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు,

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258,
Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.